అ ద్దెకు ఇవ్వబడును
కోళ్ళపారము అద్దెకు ఇవ్వబడును
3000 Birds పెంచగల SHEDS తో
కోళ్ళమేత తయారుచేసే మిషనరీలతో
ఇవ్వబడును
వలయువారు వ్రాయవలెను.
SITARAMA POULTRY FARM
VIZIANAGRAM

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODDARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 243

ఆయుర్వేదము - జాతీయ వైద్యము
భారతీయులకు దేశకాల పరిస్థితులకు అనుకూలించు వైద్యము ఆయుర్వేదము. వక్షవాతము, రక్తపోటు, నరముల బలహీనతలు, మొండి చర్మగత వ్యాధులకు ఆయుర్వేద వైద్యము రుజాడి అయినది. వివరములు వ్రాసి పలవలు పొందవచ్చును.
ఇండియన్ మెడిసిన్ (సేల్స్) హౌస్
విజయవాడ-2.

విజయవాడ, బుధవారం 6-12-1967 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 12 పైసలు

తెలంగాణా విద్యార్థుల బోధనా రుసుం మరికొంత తగ్గింపు

ముఖ్యమంత్రిప్రకటన: ఆంధ్రలో వచ్చే ఇక 10 నెలలు మాత్రం జీతం వసూలు

హైదరాబాద్, డిసెంబర్ 5 (ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తెలంగాణా ప్రాంతంలోని ఉన్నత పాఠశాలలలో బోధనా రుసుమును మరింత తగ్గిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నడిక్కడి ప్రకటించారు. ఈ బోధనా రుసుమును ఇకనుంచి 12 మాసాలకు గాక ఆంధ్ర ప్రాంతంలో వలె ఎది మాసాలకే కట్టే ఎదుపాయాన్ని కూడా కలిగించినట్లు పై ప్రకటంలో పేర్కొన్నారు.

ఈసారి తగ్గింపు ప్రకారం మరి నాలుగు లక్షల రూపాయలమేరకు విద్యార్థులకు భారం తగ్గింది. అంటే మొత్తం 35 లక్షల ఆదనపు భారంలో 20 లక్షల రూపాయల మేరకు తగ్గిందన్నారు.

బోధనా రుసుం ఒక్క సారిగా, అధికంగా పెంచినందున విద్యార్థులు చేసిన ఆందోళన న్యాయమైనదేనని తాను అంగీకరిస్తున్నానని తెలంగాణా ఆర్థిక పరిస్థితి, బోధనా రుసుం పెంపుదలకు అనుగుణ్యంగా లేదని ముఖ్యమంత్రి అన్నారు.

కొత్త ట్యూషన్ ఫీజులు నిద్య సంవత్సరం నుంచి గాక అక్టోబరు ఒకటవ తేదినుంచి అమలులోకి రాగలవని ముఖ్యమంత్రి ఇదివరకే ప్రకటించారు.

ఆందోళనకు దారి తీసేటంతగా, ట్యూషన్ ఫీజును ప్రభుత్వం ఒక్కసారిగా ఎక్కువగా ఎందుకు పెంచినదని ప్రశ్నించగా, ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఆంధ్ర, తెలంగాణా నియమ, నిబంధనలను సమర్థంగా రూపొందించాలని విద్యాశాఖలోని అధికారులు, విద్యా నిపుణులు నిర్ణయించారని, ఈ నిర్ణయం ఫలితంగా ఆంధ్ర ప్రాంతం హైస్కూళ్లతో సమానంగా తెలంగాణా స్కూళ్లు ట్యూషన్ రీజులు పెంచబడినవని వివరించారు.

ఈ తగ్గింపు ఫలితంగా ఆంధ్ర ప్రాంతంలో వసూలు చేసే ట్యూషన్ ఫీజు మొత్తంలో, తెలంగాణాలో సగం మేరకు వసూలు చేయబడుతుంది.

తెలంగాణాలోకంటె ఎక్కువ ఫీజును ఆంధ్ర ప్రాంతంలో ఎందుకు వసూలు చేస్తున్నారని ప్రశ్నించగా శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ, ఆంధ్ర ప్రాంతంలోని విద్యార్థులు చాలకాలం క్రితమే నిర్ణయించబడిన ఫీజును ఇప్పటికే చెల్లిస్తూ వున్నారని అది తక్కువైనా, ఎక్కువైనా విద్యార్థులు చెల్లిస్తూనే వున్నారనీ చెప్పారు.

విద్యార్థుల ఆందోళనపేరు, బస్సులు ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేస్తున్న ఫలితంగానే ప్రభుత్వం ట్యూషన్ ఫీజు తగ్గిస్తూ నేడు ప్రకటించిందని భావించడం పొరపాటన్నారు. ఫీజు పెంచడం క్రమంగా జరగాలి తప్ప, ఒక్కసారిగాకాదని ప్రభుత్వం అభిప్రాయ పడిందని, బహుశార్థ సాధక ఉన్నత పాఠశాలలలో రుసుం ఇకపై తగ్గించబడదని ఆయన తెలిపారు.

తెలంగాణా ప్రాంతంలో సెకండరీ స్కూళ్లలో 91 వేలమంది విద్యార్థులు కలరని, వారిలో 58 వేల మంది ఉపాధ్యాయుల, ఎస్. జి. ఒ. ల ఇతరత్రా ఆర్థికంగా వెనుకబడి, సాలుసరి రాబడి 1500 రూపాయలు మించని కుటుంబాలకు చెందినవారు కావడంవల్ల ఫీజులలో సగం మేరకే చెల్లిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ఇదిషెడ్యూల్డ్ తెగలు, కులాలకు చెందిన విద్యార్థులకు ఫీజు విషయంలో పూర్తిగా మినహాయించబడిందని, వారు 8 వేల మంది కలరని, ఇంకా అయిదువేలమంది విద్యార్థులు మెరిట్ స్కాలర్ షిప్పులు పొందుతున్నారని ఈ మొత్తం పరిశీలించిప్పుడు, 20 నుంచి 22 వేల మంది విద్యార్థులు మాత్రమే

(మిగతా 2 వ పేజీలో

5 వ తేది ఉదయం విజయవాడలో వసతి విద్యార్థులంతో సెం. ప్రదర్శనను శ్రీ చింతామణి దేశముఖ్ ప్రారంభోత్సవం చేశారు. ప్రసంగిస్తున్న వారు శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్. వేదికపై దేశముఖ్, కుడివైపున శ్రీ గో ఉన్నారు.

గిల్ మంత్రివర్గం

(ప్రత్యేక విలేఖరి)

నేడు కూడా వాయిదా

చండీగఢ్, డిసెంబరు 5 : గిల్ మంత్రివర్గం వ్యాయ సమ్మతంగా ఏర్పరచబడినదా అన్న అంశంపై తుది తీర్పు రేపటికి వాయిదా వేస్తూ పంజాబ్ విధాన సభ సభాపతి ప్రకటన చేశారు.

విన్న తెలుపబడిన ఆక్షేపణలపై నేడు పంజాబ్ విధాన సభలో తీవ్రమైన చర్చ జరిగింది. అయితే నేడు చర్చనీయాంశాలైన విషయాలను కూడా పరిశీలనలోనికి తీసుకుని, రేపు తీర్పు యివ్వడం బాగుంటుంది అని, శ్రీ బలరాంజీ దాసీ టాండన్ (యునైటెడ్ ఫ్రంట్) చేసిన సూచనకు సభాపతి శ్రీ జోగిందర్‌సింగ్‌కూడా సమ్మతించి తమ రూలింగ్ రేపటికి వాయిదా వేశారు.

సభాపతి తాము విధానసభలో చదువనున్న పత్రాన్ని చివరి క్షణంలో మారివేశారు.

సభలో చర్చ చాలా గందరగోళంగా జరిగింది

మనలోమాట

మైనారిటీ మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరరాదు

అధిష్ఠానవరం సలహా : ప్రధాని ప్రభృతులతో పశ్చిమ బెంగాల్ నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 5 : ప్రస్తుతానికి పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ పి. సి. ఘోష్ నాయకత్వాన గల అభ్యుదయ ప్రజాస్వామ్య పక్షపు ప్రభుత్వంలో చేరవలదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

నేడు పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి పి. సి. ఘోష్ విడివిడిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని, ఉప ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని, కొందరు కేంద్ర మంత్రులను కలుసుకున్నప్పుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులలో వున్న పై అభిప్రాయ తెలియ చెయబడింది.

ఘోష్ మంత్రి వర్గానికి రాష్ట్ర కాపన సభ సభాపతికి మధ్య వచ్చిన వివాదం వల్ల ఏర్పడిన అస్థిర పరిస్థితి దృష్ట్యా శాసన విశ్రమం ప్రభుత్వంలో కాంగ్రెస్ చేరరాదని అధిష్ఠానవర్గం భావిస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి తుది నిర్ణయం గైకొనినప్పుడు మాత్రమే పి. డి. ఎఫ్. లో విశ్రమ ప్రభుత్వం ఏర్పడే సమస్య పరిశీలించడం సాధ్యమని వారు భావిస్తున్నారు.

రాష్ట్ర శాసన సభాపతిచే కల్పించబడిన రాజ్యాంగ సంబంధమైన ఈ ప్రతిష్టంభనను నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్రం కాని ఇంత వరకు ఇలాంటి మార్గం కనుగొన లేదని తెలుస్తోంది.

డాక్టర్ పి. సి. ఘోష్ నేడు మధ్యాహ్నం అరగంటసేపు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితిని గురించి తాను ప్రధాన మంత్రికి వివరించి వన్నారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్‌తో కలసి విశ్రమ ప్రభుత్వం స్థాపన విషయంపై చర్చించారా? అని ప్రశ్నించగా సమాధానం చెప్పడానికి వ్యతిరేకించారు. అవసరమైతే తాను మళ్లీ ప్రధాన మంత్రిని కలుసుకుంటానన్నారు.

ఆంగ వ్యతిరేక ఆందోళనలు

న్యూఢిల్లీ, డిసెంబరు 5 : ఒక విద్యార్థి ఇక డి మరణంపై గల ఇంగ్లీషు బోర్డులను తొలగించే విద్యార్థి సమూహంపై దుకాణదారు కాల్పులు జరిపిన ఫలితంగా ఒక విద్యార్థి గాయపడ్డాడు.

ఈ సంఘటన పీరోజాబాద్‌లో జరిగింది. షాపు యజమానిని అరెస్టు చేశారు.

ఆగ్రాలో 5 వేల మంది విద్యార్థులు ఇంగ్లీషు బోర్డులలగి పారవేస్తూ నగరంలో తిరిగారు. పోలీసులు ట్రకు లలో వీరి వెనుక వెళ్లారు నేడు హర్తాల్ జరిగింది.

కరువుభత్యం హెచ్చింపు సమస్య

ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 5 : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరవుభత్యం పెంపుల విషయం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగైన వెంటనే పరిశీలించబడుతుందని తమను కలుసుకొన్న రాష్ట్ర ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి సభ్యులకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హామీ యిచ్చారు.

కేంద్రంనుంచి అందే సహాయం తగ్గటం వలన, భూమిశిస్తు వసూళ్ళు ఆలస్యం అవటం వలన, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్నదని ముఖ్యమంత్రి ఉద్యోగ ప్రతినిధులకు వివరించారు.

పేకమీషనును రద్దుచేయాలన్నకోర్కెను ప్రస్తావించి, పేకమీషనరు ప్రస్తుత పదవీకాలపరిమితి 68 జనవరిలో ముగిసేయనున్న దనీ, ఆ తేదినుండి ఆయన నివేదికలు పొడిగించటం (ఎక్స్‌టెన్షన్) జరగనని ఆయనకు తెలియ చేయబడిందనీ ముఖ్యమంత్రి వెల్లడించారు.

రాష్ట్ర ఉద్యోగులు వివరీతంగా పెరిగిపోతున్న ధరలను భరించేస్థితిలో లేరని — సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ శ్యామసుందరరావు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

హిందీ సేన ఆందోళన

న్యూఢిల్లీ, డిసెంబరు 5 : ఇక డ ఇంగ్లీషు బోర్డులు తొలగించే విద్యార్థి సమూహంపై ఒక దుకాణదారు 'ఆమ్లం' పోసినందువల్ల 6 గురు విద్యార్థులు గాయపడ్డారు.

షాపులను విద్యార్థులు ధ్వంసం చేశారని ఆరోపణ చేయబడ్డది. ఒకనిని అరెస్టు చేయడం జరిగింది. అంతకు పూర్వం విద్యార్థులు ఆంగ్ల భాష, భాష బిల్లుల వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

అధికార భాషా బిల్లు :

నిర్మాణాత్మకమైన సూచనల స్వీకృతి

ప్రధాని సంసిద్ధత: ప్రతిపక్షాలతో చర్చ: బిల్లు వాయిదాకు తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 5 :

అధికార భాషాబిల్లు విషయంలో నిర్మాణాత్మకమైన సూచనలను తాను స్వీకరిస్తానని. కాని ఈ బిలు పరిశీలనవాయిదా వేయజాలమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ప్రతిపక్ష నాయకులకు తెలియజేశారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో, ప్రభుత్వం ఈ బిలును ప్రవేశపెడుతుందన్నారు.

నేడు అంతకు ముందు రాజ్యసభలో ప్రధాన మంత్రి ఇచ్చిన హామీలను పురస్కరించుకొని ప్రతిపక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్త, శ్రీ రాజనారాయణ్, శ్రీ ముల గోవిందరెడ్డి, శ్రీ దయభాయి పటేల్ ప్రధాన మంత్రిని కలుసుకొని బిల్లుపై చర్చించారు. కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చవాన్ కూడా హాజరైనారు.

అధికార భాషా బిల్లును వాయిదా వేయాలని శ్రీ రాజనారాయణ్ సూచించారు. అయితే ఇతరులు దీనిని అంగీకరించలేదు. జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన హామీల అమలులో ఇప్పటికే ఆలస్యం జరిగిందని, ఈ సమస్యను ఇంకా అపరిష్కృతంగా ఉంచరాదని వారన్నారు.

హింది, హిందీయేతర ప్రాంతాల నాయకుల మధ్య చర్చల ద్వారా వచ్చే ఎలాంటి నిర్మాణాత్మక సూచనలనైనా స్వీకరించడానికి తాను సిద్ధమని ప్రధాని అన్నారు. ఈ సమస్య పరిష్కారంలో పరస్పర సహృద్భావం అవసరమని ఆయన అన్నారు.

ఈ చర్చల సందర్భంలో ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఢిల్లీ ఇతర ప్రాంతాల్లో ఇంగ్లీషు వ్యతిరేకఆందోళన కూడా ప్రస్తావనకు వచ్చింది. దవర్జన్య చర్యలను ప్రధాని ఖండించారు.

ఈ సమావేశంలో పాల్గొన్నవారంతా ఎట్టి పరిస్థితులలోనైనా దవర్జన్య సంఘటనలు జరుగకుండా చూడాలని అంగీకరించారు.

హిందీయేతర ప్రాంతాల్లో హింది పట్ల వ్యతిరేకతలేదని, హిందీయేతర రాష్ట్రాల్లో ఇంగ్లీషును త్యజించడానికి ఒక కాలపరిమితిని విధించడానికి మాత్రంవారు వ్యతిరేకిస్తున్నారని ప్రధానమంత్రి వివరించారని తెలుస్తోంది. హింది భాషా ప్రాంతాల వారు, హింది భాషేతర ప్రాంతాల వారు తమ తీవ్ర వైఖరులకు కట్టుబడి ఉంటే, సమస్య పరిష్కారానికి సంతృప్తికరమైన పరిష్కారం కనుగొనడం సాధ్యంకాదని ఆమె అన్నారు. ఈ సమస్యపై ఉభయ వర్గాలు ప్రశాంతంగా ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకొనవాలని ఆమె కోరారు.

శ్రీ రాజనారాయణ్ మాట్లాడుతూ ఇంగ్లీషును నిషేధించాలన్నారు. ఇంగ్లీషు కావాలనే రాష్ట్రాలు, కొనసాగించవచ్చునని. కాని హింది భాషా రాష్ట్రాలలో వారు ఇంగ్లీషులో ఉత్తరాలు ప్రత్యుత్తరాలు జరపజాలరని అన్నారు. హింది భాషా రాష్ట్రాలపై ఇంగ్లీషును రుద్దరాదన్నారు.

భాషా సమస్యపై అన్ని రాజకీయ పక్షాల నాయకులతో రౌండ్ టేబుల్ సభను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. దీనివల్ల ఆమోదయోగ్యమైన సూత్రాన్ని రూపొందించడం సాధ్యమవుతుందన్నారు.

(4 వ కాలం తిరువాయి)

పి. సి. సి. వ్యవహారంలో ప్రత్యర్థివర్గం అడ్డంకులు

—ముఖ్యమంత్రి విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 5 :

ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలలో అడుగడుగునకు అడ్డు తగులుతూ ప్రత్యర్థివర్గం ఏమి సాధించదలచిందో, వారికి కావలసిందేమో తెలియ తమ బుద్ధికి అందకుండా ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ పత్రికా ప్రతినిధులతో 'ఆనందనిలయం'లో జరిపిన గోష్ఠిలో చెప్పారు.

వారికి కావలసినది ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవి యేమో అని ఒక విలేఖరి అనగా "అది ఎట్లు" అని ముఖ్యమంత్రి ఎదురు ప్రశ్న వేశారు. ఇదివరకు అనుకున్నమాట ప్రకారం సభ్యత్వాన్ని పట్టివారికి రావలసిన స్థానాలకన్నా హెచ్చు ప్రాతినిధ్యం ప్రదేశ్ కాంగ్రెస్‌లో యివ్వడం జరిగిందని, అదే విధం జిల్లా కాంగ్రెసులలో కూడా తాము రహస్యం సాధించాలని అనుకుంటున్నామని అఖిల భారత కాంగ్రెస్ సభ్యుల ఎన్నికకు అడ్డు ఎందుకుపెట్టాలి. అని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ పీడకల రంగారెడ్డితో మాట్లాడిన తరువాతనే డిశంబరు 14 వ తేదిన సమావేశం ఏర్పాటు చేయాలని అనుకున్నామనీ ఆ సంగతి అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ, పర్యవేక్షకుడు శ్రీ లలిత్‌సేన్‌కు కూడా తెలియ జేశామనీ, వారు సరేనన్నారని అ ప్రకారం ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశాన్ని పిలుస్తూ నోటీసులు పంపిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికోద్యోగియే ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అంటే అలాగే ఏర్పాటు చేయుమనండి. మా కేమీ అభ్యంతరం లేదని చెప్పామని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఎన్నికోద్యోగి మొదటి సమావేశాన్ని పిలవవలసిందని నిబంధనలు చెబుతుండగా, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు సమావేశాన్ని పిలవడం ఏలాజరిగిందనే ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ ఉభయ వర్గాలు అంగీకరించినప్పుడు ఇదిఅఖిల భారత కాంగ్రెస్ సభ్యుల ఎన్నిక నిమిత్తమే గనుక సమావేశాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ పిలిచిందనీ, కాదంటే, 14 వ తేదిన కాకపోతే 15 వ తేదిన అయిన ఎన్నికోద్యోగి సమావేశాన్ని పెడితే తమకు ఆక్షేపణ లేదని ముఖ్యమంత్రి తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులు అందరూ ఎన్నికోబడకుండా, జిల్లా కాంగ్రెస్ సంఘాల ఎన్నికలు జరుగకుండా సమావేశాన్ని ఆపలని ఎన్నికోబడకపోవడం యొక్క ఆక్షేపణగా పిలవరాదని ప్రత్యర్థి వర్గం యొక్క ఆక్షేపణ కనిపిస్తున్నదని ఒక విలేఖరి చెప్పగా అఖిల భారత కాంగ్రెసు సభ్యుల ఎన్నిక నిమిత్తమే యీ సమావేశం జరుపుకుందామని శ్రీ రంగారెడ్డి ఒప్పుకొనినతరువాతనే, యీ ఏర్పాటు జరిగిందనీ, ఆ మాటను ఇప్పుడెవరంటానా కాదంటే ఇక

(మిగతా 2వ పేజీలో)

శ్రీ సందా నారాయణప్ప ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 5: ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ సందా నారాయణప్ప తాము కాంగ్రెసు నిబంధనావళిని పరిశీలిస్తున్నామనీ నిబంధనావళి పరిశీలన జరుగుతోందనీ సమాధానమిచ్చారు. తరుకు కొన్ని సందేహాలు వచ్చినందున ఆ మీమాంసలను గూర్చి, పర్యవేక్షకుని వివరీకరింపమని కోరామనీ, అయిన ఒకటి రెండు రోజులలో తమకు సమాధానం వ్రాస్తామని అన్నారనీ, ఆ వివరణకోసం కూడా ఎదురుచూస్తున్నామనీ శ్రీ నారాయణప్ప అన్నారు.

మీకు వచ్చిన సందేహాలు ఏమిటని అయినను అడగ్గా అని బయటకు చెప్పటం మంచిది కాదని ఎన్నికోద్యోగి అన్నారు. సమావేశానికి ముందు ఎన్ని రోజులు నోటీసు అవసరం అని అడగగా కనీసం 15 రోజులు అవసరమని అన్నారు.

ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు శ్రీ లలిత్‌సేన్ ప్రదేశ్ ఎన్నికోద్యోగికి యీ క్రింది విధంగా జాబు వ్రాశారు:

"మీ లేఖ అందింది. డిసెంబరు 14 వ తేదిన పి. సి. సి. సమావేశం ప్రదేశ్ ఎన్నికోద్యోగి ఏర్పాటు చేసి, అసమావేశానికి అధ్యక్షత వహించవలసి విషయం నేను అంగీకరిస్తున్నాను. మీ తంతి కూడా నాకు చేరింది. అందులో మీరు పేర్కొన్న అంశాలను నేను అర్థం చేసుకొన్నాను. నేను ఆ విషయం రెండా ఇక్కడ పరిశీలిస్తాను. ఒకటో రెండు రోజులలో వాటి గురించి తెలియ చెయగలను. ఈలోగా ఒప్పందం అనుసరించి షెడ్యూలు, నిబంధనల ననుసరించి మీకు నోటీసు జారీ చేయవచ్చును. ఏమయినా పేరే మార్పులు అవసరం అయిన పక్షంలో అట్టి మార్పులను, ఉభయ పక్షాల ప్రతినిధులతో సంప్రదించిన అనంతరం చేసుకుంటాను".

భాషాసమస్యపై రాజ్యసభలో గలబా

న్యూఢిల్లీ, డిసెంబరు 5 :

భాషా సమస్యపై రాజ్యసభలో 'అవ్యవస్థిత చర్చ' జరగాలని ఎస్ ఎస్ పి నాయకుడు శ్రీ రాజనారాయణ్ పట్టుబట్టడంతో, దాదాపు గంటసేపు రాజ్యసభలో నేడు గందరగోళం అస్తవ్యస్తపు చర్చ సంభవించాయి.

సభలో అవాంఛనీయమైన దృశ్యాన్ని సృష్టించవలదని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ భూపేష్‌గుప్తాలతోసహా సభలోని అన్నివర్గాలు శ్రీ రాజనారాయణను అభ్యర్థించడం, సభ మధ్యాహ్న భోజన విరామ సమయానికి ముగియడం జరిగాయి.

సభా నిబంధనలన్నింటినీ అవతలకు నెట్టి వేసి, అధికార భాషల సవరణ బిల్లును ఉపసంహరించాలని కోరే తమ తీర్మానంపై వెంటనే చర్చజరగాలన్నది శ్రీ రాజనారాయణ కోరిక.

ఈ విషయంపై 'అపోహలు పెంచే' పని ఏది చేయవలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సభ్యులకి విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వపైఖరిని ఆమె సంక్షిప్తంగా వివరించారు.

ఈ సమస్యపై దేశంలోగాని, సభలోగాని ఏకీభావం లేదని ప్రధాని అన్నారు. వివిధప్రాంతాల ప్రజల మనసుల్లో కొన్ని సందేహాలున్నవని, వాటిని తొలగించవలసి వున్నదనీ ఆమె చెప్పారు.

"ఏదో తమపై రుద్దబడుతున్నదని వారికి కలిగిన శంకను తొలగించడం మన 'విధి' అని ఆమె అన్నారు.

రాజ్ నారాయణ్ వాకౌట్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: అధికారభాషా బిల్లుపై పార్లమెంటులోని అన్ని వర్గాల అభిప్రాయాన్ని పరిశీలించడానికి తాను సిద్ధంగా వున్నట్లు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో హామీ యిచ్చారు. అయినా ఎస్. ఎస్. పి. సభ్యుడు రాజ్ నారాయణ్ సంతృప్తిచెందక సభ నుంచి వాకౌట్ చేశారు.

సభ తన కార్యక్రమాలు రద్దుచేసి అధికార భాషాబిల్లు ఉపసంహరించవచ్చు లేదా తిరస్కరించి వెంటనే చేపట్టాలని శ్రీ రాజనారాయణ్ నేడు ప్రత్యుత్తరాల సమయం అనంతరం గంటసేపు వాదించారు. భోజన విరామ సమయం తర్వాత సభ పెన్షన్ ప్రారంభమైనప్పుడు శ్రీ రాజనారాయణ్ తనకోర్కెను పునరుద్ఘాటించారు. సహనాయకుడు శ్రీ జైకిషన్‌లాల్ హతి మాట్లాడుతూ భాషా సమస్యపై సంఘటిత విధానాన్ని అవలంబించేయనుకు చర్చ జరపడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాన మంత్రి చెప్పినట్లు తెలిపారని అన్నారు. లంచ్ విరామం అనంతరం శ్రీమతి గాంధి సభకు రాలేదు.

నేడు అర్థరాత్రి దాటాక ఇలాంటి సమావేశం ఏర్పాటుకు [illegible] సిద్ధపడనిచో

(మిగతా 3 వ పేజీలో)

కస్టమ్స్ ఎక్సైజు సుంకాల తగ్గుదల: మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: ఈ ఏడాది లోటు బడ్జెట్ సవరణం ఇప్పుడిరి అనీ యిందుకు కారణం కస్టమ్స్, ఎక్సైజుసుంకాల వసూళ్లు బాగా పడిపోవడమేనని ఉపప్రధాన మంత్రి మొరార్జీదేశాయ్ నేడు తమ మంత్రి వర్గానికి చెందిన పార్లమెంటరీ సభ్యులకు వివరించినట్లు సభ్యులు చెప్పారు.

ముఖ్యంగా పంచదార ఎక్సైజు సుంకాల వసూళ్లు యీ ఏడాది, దాని ఉత్పత్తి తగ్గినందువల్ల పడిపోతాయని, కేంద్రఆర్థిక మంత్రి అన్నారు. పోతే ఆదాయం పన్నుకు సంబంధించినంత వరకు పోయినేడాది స్థాయిని నిలబెట్టుకోవచ్చునని ఆయన అన్నారు. ఇకముందు వసూలయిన అంచనా వేసే వ్యయాన్ని రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అంచనానికి గల అవకాశాలను సవరించడం ఎక్కువగా పూహించడం జరగవచ్చునని హెచ్చరించారు.

ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం యిస్తూ శ్రీ మొరార్జీ వచ్చే ఏడాది రాష్ట్రాలు రిజర్వు బ్యాంకునుంచి వోవర్‌డ్రాఫ్ట్‌లు తీసుకోకుండా చూడటం జరగుతుంది అని అన్నారు

ఉపప్రధాని ధరల విషయం ప్రస్తావించి లుటివలి వారాలలో ధరల స్థాయి కొంత తగ్గుముఖం పట్టిందని అన్నారు. అక్టోబరు 14 1967కి నవంబర్ 11 కి మధ్య 3.4

(మిగతా 4 వ కాలంలో)

(4 వ కాలం తరువాయి)

కాలంధరలు తగ్గాయని ఆయన అన్నారు.

ముఖ్యంగా యీ తగ్గుదల ఆహారపదార్థాల ధరలలో మాత్రం 265.3 నుంచి 5.4 శాతం దాకా పడిపోడము యీ తగ్గుదలకు కారణం. కాయధాన్యాల విషయంలో 11 శాతం తగ్గుదల కనబడుతున్నది.

ధరలు స్థిరీకరించడం జరగాలి కాని నాచిని అప్పుడున్న స్థాయిలో మాత్రం ఆలా చేయరాదు. ఎందుకంటేలేని చాలా ఎక్కువ అని శ్రీ మొరార్జీ అన్నారు. అయితే అక్టోబర్‌లో దేశంలో కొన్ని ప్రాంతాలలో వానలు లేని దృష్ట్యా మనం ఆహారధాన్యాల అధికోత్పత్తి అంచనాలను మరోసారిలో చించాలి. ఈ కొత్త అంచనా 92 మిలియన్ టన్నులు అని ఆయన వివరించారు.

ప్రకటన
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
పోస్టలు చందా రేట్లు పెరుగుదల
పోస్టేజీ రేట్లు పెరిగిన కారణంగా ఆంధ్రసచిత్రవారపత్రిక చందా రేట్లు 1-1-1968 నుండి ఈ క్రింది విధముగా నుండును.

		రూ—పై
సంవత్సర చందా	...	26—00
అర సంవత్సర చందా	...	13—00
మూడు మాసములచందా	...	6—50

గమనిక : ప్రస్తుత చందాదారుల పైకము పై రేట్లకనుగుణంగా సవరించబడును.
మేనేజరు,
ఆంధ్రపత్రిక

పుస్తకములు

శ్రీ రాఘవేంద్ర గైడ్సు
9వ తరగతి జనరల్ లెక్కల "బి" రు. 3/
,, కంపోజిట్ "బి" రు. 3/ 5
8వ తరగతి జనరల్ లెక్కల "బి" రు. 3/
పెట్టు పుస్తకములలోని ప్రతి లెక్కకు పర్కింగు ఉదా పుండును. పూర్తి పైకం ఎం. ఒ. చేయవలెను.
అన్ని తరగతులకు ఇంగ్లీషు, తెలుగు, హిందీ, సైన్సు, సోషల్ గైడ్సు కూడా కలవు.
శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌసు, విజయవాడ—1.

సిటీ సివిల్ కోర్టు, మద్రాస్
O. S. No. 702 of 196
వాదిః ముపోల్డ్ పిక్చర్సు తరపున భాగస్థుడు ఎస్.ఎస్.సుబ్బరాయులు నాయుడు.
ప్రతివాదులు: సాధన పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్, సి.వి.రంగనాథదాస్, 32, III వ మెంబర్సి రోడ్, అడయార్, మద్రాసు—20
తేదీ 16—11—1963 గల హుండీ పత్రానికి రు.10,000/— కు రాబట్టుకొను తకై దాఖలు చేసిన పై దావా Vవ అసిస్టెంటు జడ్జి యెదుట తేది 18—12—67 11 గంటలకు వాయిదా వేయబడును.
ఎన్. సి. రాఘవాచారి,
ఎన్. ఎస్. వరదాచారి,
మద్రాసు: వాదిలరపు అడ్వకేట్లు.

Diploma Courses
డిస్టేట్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఆంధ్రప్రదేశ్ విజయవాడ—2.
ఈ దిగువ కోర్సులందు ట్రైనింగ్ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారము, ప్రాస్పెక్టస్ కావలసిన వారు 2—50 లు పంపి తెప్పించుకోగలరు. ఎం. ఒ. ద్వారానైన కట్టి పంపవచ్చును. షెడ్యూల్డ్ కులములు, తెగలు వారికి 10% సీట్లు రిజర్వు చేయబడినవి.
1. Cinema Autograph & Sound Engineering — 2 years: 2. Pharmacist Diploma Course Drugs & Chemicals — 2 years; 3. Atomobile Engineering Diplomo — 2 years; 4. Radio Engineering Diplomo — years
విద్యార్హతలు: 1. హైయర్ ఫారము 2 నుండి 4 యస్.యస్.యల్.సి. చదివియుండవలెను. వయస్సు: 16 నుండి 28 సం.ల వరకు ఉండవచ్చును. విద్య వయోపరితులు షెడ్యూల్డ్ కులములు, తెగలు, కొండి కులు, సైనిక కుటుంబము వారికి సడలింపబడును. స్టయిపండులు/స్కాలర్ షిప్‌లు అర్హత గలవారికి గ్రాంటు చేయబడును. హాస్టల్‌లో 5 మై. పైగల వారికి మాత్రం సీట్లు గలవు.
(సం) ఛా. హెచ్. ఆర్. వి. రెడ్డి
డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంటు, ఆఫీసర్ సేటు. దామువారివీధి తేది 5—12—67.

దక్షిణ రైల్వే
గుంటిపల్లు డివిజన్
టెండరు నోటీసు నెం 7
ఈ క్రింద తెలిపిన పనులకు సీలుచేయబడిన టెండర్లు 23—12—67 తే. మ: 3గం. లకు కోరబడి, అదే దినము సా: 3—30 గంటలకు తెరువబడును.
పనిపేరు: నందలూరు సెక్షన్‌లో కే. ఎం. 273 నుండి కే. ఎం. 282 వరకు రైల్వే శైమ పొడుగునా 50mm పైజు రాతి కంకర పప్పులు చేయుట.
మనూరు విలువ: రు. 22,200.
టెండరు ఫారములు ఖరీదు (తిరుగు జవాబు) రు. 10 (పదిరూపాయలు మాత్రము) మరియు డివిజనల్ పేమాస్టర్, దక్షిణ రైల్వే గుంటకల్లు వారికి లేక దక్షిణ రైల్వే పీఠి యే స్టేషన్ మాస్టర్‌కు గానీ చెల్లించి పొందిన రశీదును టెండరు ఫారముల సప్లయికై పంపబడు దరఖాస్తునకు జతపర్చి పంపవలెను.
టెండరు ఫారములు 21—12—67 తేదీ మధ్యాహ్న 2 గంటల వరకు జారీచేయబడును.
డివిజనల్ సూపరింటెండెంట్
వర్కుస్ /గుంటకల్.

ది ప్రింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: కాపిటల్ హౌస్, 4 కస్టిల్ స్ట్రీట్, దిల్ ఖుషా రోడ్ లక్నో—1.
మద్రాస్/ స్టేషనరీ రీసు మద్రాస్/ / పూర్
S.S. 'మహమ్మది'
దాగుట్టునుమనిమాసము. [illegible] అనుకూలంగా లేకుండుటవలన S.S మహమ్మది వాగుట్టునుండి వెళ్ళుటకు బట్టి ప్రయాణికులందరు మద్రాసు పోర్టు వద్దకు.
ఈనౌక మద్రాసు నుండి 7—12—67న సా:5 గంటలకు సిలోన్‌కు బయలు దేరిపోవును.
నౌకలో యెక్కువ ఏర్పాట్లు 7—12—67 తేదీ నుండి నౌకాస్థలో [illegible] జరుగబడును.
బుకింగు & డెక్కు (మద్రాసు & గుంటూరు)
ప్రయాణికులు ఉ: 9—00 గంటలకు, పెలాన్ (మద్రాసు & గుంటూరు) ప్రయాణికులు మ: 12 గంటలకు నౌకలో ప్రవేశము పొందవలెను. నౌకలో ప్రయాణీకులు యెక్కవలసినవారు 12 గంటలకు పైన వచ్చిన ప్రయాణీకులు లలస్యంగా వచ్చిన వారగుదురుగాన ప్రయాణము పొందలేక పోవచ్చును. వివరాలకు:
కె.ఎ.పి. షేక్ మహమ్మద్ రవుతర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
ఫోన్ 27756 లంతి SHIP INDIA 15 Lines

మిషనరీ

షిట్‌మెటలు మరియు ప్రింటింగు యంత్రములు కప్పింటికి హెచ్. ఎం. సి. వారితో సంప్రదించండి. దక్షిణ ఇండియా అంతట హైర్‌పర్చేస్‌పద్ధతికూడా నిర్వాటుచేయబడును. వివరములకు : హిందుస్థాన్ మెషీన్ కాస్ట్, 286, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

MATRIMONIAL
అమ్మాయి, అబ్బాయి కావలెను
హైదరాబాదు సెక్రటరీ ఆఫీసులో 240 తెచ్చుకొనుచున్న ఆంధ్ర వెలగ అస్త్రిగల అబ్బాయికి (23) విద్యావలె అయిన అతని చెల్లెలికు (17), అస్త్రిగల అమ్మాయి ఉద్యోగము కల అబ్బాయి కావలెను. కులముతో అంత పట్టింపు లేదు. డి. పత్రం. పుల్లితోట, రాజమండ్రి.

ప్రకటన
ది. 1—12—1967 నుండి ఈదిగువ సంతకం చేసినవారి ఆంధ్రపత్రిక దినపత్రిక మరియు వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు మా నూనూన్ వెండర్లుగా నియమించడమైనది.
1. పి. వీరాంజనేయులు
సర్వరాపుపేట, గుంటూరు జిల్లా
2. జి. చిట్టియ్య,
రాజాం, గంజాం జిల్లా.
మేనేజరు,
ఆంధ్రపత్రిక

లక్ష్మీపురపుకోటగ్రామ పంచాయితీ
ప్రకటన
విశాఖపట్నం జిల్లా శృంగవరపుకోట తాలూకా లక్ష్మీపురపుకోట గ్రామ పంచాయితీ యొక్క పనులు చేయుటకు నిర్మాణంచువారు పంచాయితీ నిధికి రు. 25/ రుసుము చెల్లించి 14—12—67 తేదీలోగా తాలూకా తహసీలుదారువద్దనుండి రు. 5000 లకు తక్కువగా లేని హోతుబరి పట్టీ టెండరుతోపాటు పంచాయితీ రిజిస్టర్డు కంట్రాక్టరుగా నమోదు అగుటకు పంచాయితీకి దరఖాస్తు దాఖలు చేసుకొనవలయును. కనీసం 3 సంవత్సరాలు గాని, చెప్పకగాని ధరఖాస్తుతోపాటు పంపబడు దరఖాస్తునకు జతపర్చి పంపవలెను.
టెండరు ఫారములు 21—12—67 తేదీ మధ్యాహ్న 2 గంటల వరకు జారీచేయబడును.
డివిజనల్ సూపరింటెండెంట్
వర్కుస్ /గుంటకల్.

తలనీలాలు వేలం
వెల్లూరుబల్లి, రావూరుపాడు తూకా, పెంచలపాడులో వేంచేసియుండు శ్రీ పెమరేల వరప్రసాదస్వామివారి 1967 సం. బ్రహ్మోత్సవములో మొక్కుబడుల క్రింద వచ్చిన తలనీలాలు 10—12—67 తేదీన పాయింత్రం 3 గం. లకు వెల్లూరులో హిందు దేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనరువారి ఆఫీసులో, అసిస్టెంట్ కమిషనరువారి సమక్షములో బహిరంగ వేలములో విక్రయించబడును. ముందుగా రు. 500/— ధరవతు చెల్లించి పాడుకొనవలెను. వెంట్రుకలు పైజువారిపర్చు చేసియున్నవి.
1 రకం 2 అ. పైగా యుండునవి 32 పౌ
2 రకం 1½ అ. పైగా యుండునవి 80 పౌ
3 రకం [illegible] అ. పైగా యుండునవి 53 పౌ
16 బస్తాలు విడి వెంట్రుక 844 పౌ
1009 పౌ
గోపువల్లి } సం. రాజగోపాలరెడ్డి,
తే. 20.11.67 } మెజిస్ట్రేటు ఆఫీసర్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు శాఖ
టెండరు నోటీసు
ఈ దిగువ సూచించిన పనికి సీలువేసిన టెండర్లు రిజిస్టర్డైన కంట్రాక్టర్ల వద్దనుండి K2 కంట్రాక్టు ఫారములో మూసిరి టెండింగు యింజనీరు, విజయవాడ సర్కిలు వారిచే విజయవాడలోనున్న వారి ఆఫీసులో 4—1 68 తేదీ సాయంత్రం గం. 4—00 వరకు తీసుకొనబడును. మిగతా వివరములకు దరఖాస్తు పెట్టుకొనాలి.
పనిపేరు: విజయవాడ దగ్గర బుడమేరుకు సెంటరు కట్టు మైలు 0/0 నుండి 0/+162 వరకు త్రవ్వేది.
టెండరు షెడ్యూలు ఖరీదు: రు. 10—30లు.
ధరవాత్తు: రు. 18000/—.
టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు 24—12—67 తేదీ లోగా చీరునట్లు సూపరింటెండింగు యింజనీరువారి పర్సనల్ అసిస్టెంటుగారి పేర పంపకొనవలెను.
ఆలస్యపు దరఖాస్తులు సాధారణముగా స్వీకరింపబడవు.
(సం) యస్. గోపాలన్,
సూపరింటెండింగు యింజనీరు.
విజయవాడ సర్కిలు.

గ్రామీణప్రజలకు భౌతికవిజ్ఞాన పయోజనాలు అందించాలి

డా॥ దేశముఖ్ హితవు : ఉద్యోగాలలోవున్న స్త్రీలకు సాయం శాశాల: మతిదేశముఖ్ సూచన

విజయవాడ, డిసెంబరు 5

భౌతిక విజ్ఞానంలో ఎంతో వెనుకపడి వున్న భారత దేశంలో చిన్న పిల్లలకు గ్రామీణ ప్రజలకు బౌతిక విజ్ఞాన ప్రయోగాలను, ప్రయోజనాలను ప్రదర్శనాత్మకంగా అందచేయటం ఎంతైనా అవసరమని, ఇంతటి కృషి ప్రభుత్వ సహాయం ఏమీ అభిలషించకుండా చేయగల్గటం అభినందించవలసిన విషయమని శ్రీ దేశముఖ్ దంపతులు పేర్కొన్నారు.

ఈ ఉదయం ఇక్కడ పడమటలో వాసవ్య విద్యాలయ పిల్లలు ఏర్పాటుచేసిన సైన్సు ప్రదర్శనాన్ని శ్రీ సి. డి. దేశముఖు ప్రారంభించారు. శ్రీమతి దుర్గాబాయి దేశముఖు ప్రసంగించారు.

శ్రీ గోపరాజు రామచంద్రరావు స్వాగతం పలికారు. శ్రీమతి మైత్రి హిందీలో స్వాగతం చెప్పారు. కాయగూరల దండ సమర్పించారు. శ్రీమతి హేమలత పాటశాల నివేదిక సమర్పించారు. 20 మందితో ప్రారంభించిన ఈ విద్యాలయంలో ప్రస్తుతం 156 మంది చదువుకుంటున్నారని, 7 సంవత్సరాల క్రిందట ప్రారంభించిన ఈ విద్యా సంస్థ ద్వారా విద్యా వ్యాప్తం చేయటం కన్నా ప్రజలలో ఉత్సవ భావాలు, వాస్తవికతను, వ్యాప్తం చేయటానికి కృషి జరుగుతుందన్నారు. శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగిస్తూ, శ్రీ గోరాతమ 35 సంవత్సరాల క్రితం చదివిన అయిన ఆశయాల్ని అమలు పరచటానికి కారకులైన ధర్మపత్ని శ్రీమతి సరస్వతమ్మను అభినందించారు.

శ్రీ దేశముఖు ప్రసంగిస్తూ ఈనాడు విజ్ఞాన సాంకేతిక పరికరాలు ఎంతో అభివృద్ధి కారణంగా పుతిక విజ్ఞానంలో పరిశోధనకు అవకాశం లేక పోతోందని అందువల్ల బౌతిక విజ్ఞానం, సాంకేతిక ప్రయోజనాలు ఫలితాలు ప్రజా సామాన్య ప్రజలకు అందచేయ వలికి త్యాగనిరతి శ్రద్ధ ఋజువర్తనగల వ్యక్తులు అవసరం అన్నారు. ఇటువంటి వ్యక్తులు కీరత పడటంవల్లనే ప్రణాళికలు విజయవంతం కాకపోతున్నాయని, అందువల్ల యీనాటి సమస్య ప్రణాళికలు జయప్రదం చేయటానికి అవసరమగు వ్యక్తులను తయారు చేసుకోవటం అన్నారు. ప్రణాళికకు ఒక లక్ష్యం, ఒక గమ్యం ప్రయోజనం వుండాలని ప్రజలందరికీ ముఖ్యంగా బీదల శ్రేయస్సే ప్రణాళికల గమ్యం అన్నారు. ప్రజలకు తిండి, గుడ్డ, నివాసము సాధించటంలో మూడు ప్రణాళికలు గడిచిన వృత్తుల్ప్రయోజనము కాలేదని, బీదలను సౌకర్యాలు కల్గకపోగా, భాగ్యవంతులకు బీదలకు వ్యత్యాసము యింకా దూరం అవుతోంది అని స్పష్టం చేశారు.

మాంటిస్సోరీ స్కూలులో ప్రసంగిస్తూ శ్రీ దేశముఖ్ దేశంలో విద్యావ్యాపకంలో ప్రయోగాలు సంస్థలు ప్రశంసనీయమైన కృషి చేస్తున్నాయని, ప్రభుత్వ నిబంధనలు నిజమైన విద్యాసేవకులకు ప్రభుత్వ సహాయం అపేక్షించకుండా చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పరీక్షలకు విద్యార్థులను తయారు చేసే ప్రతిపత్తుకు ప్రభుత్వం సులభంగా సహాయం అందచేయాలని స్పష్టం చేశారు. లేకపోతే ప్రయోగాలు వ్యక్తులు స్థాపించే సంస్థలు పరిగణను పొంది, ప్రజల పోషణకు పాటుచుకోటం కూడా కష్టమైపోతుందని హెచ్చరించారు.

ప్రయోగశాలలు, సెకండరీ దశలో ప్రభుత్వ రంగం ప్రయోగాలు రంగం అని నిర్దిష్టమైన నిర్వచనం ఎక్కడా లేదన్నారు.

శ్రీమతి దేశముఖ్ ప్రసంగిస్తూ, ప్రయోగశాలలకు అందరికీ ప్రవేశం లేదని ప్రభుత్వానికి ఏమిబాధ్యత లేదట్లు వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగంలో 14 సంవత్సరాలవరకు విద్యాబాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఉపాధ్యాయులందరికీ విధిగా విద్య అందచేయాలిన విధి ప్రభుత్వంపై కలదని, అందులో 6 వ సంవత్సరంనుండి అని ఎక్కడా లేదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం అంగీకరించవేస్తే తప్ప, ప్రయోగశాల విద్య ఖర్చుతో ప్రయోగాలు సంస్థలమీదనే పడుతుంది అని హెచ్చరించారు.

స్త్రీలకు భారీయెత్తున ప్రింటింగు ఫ్యాక్టరీ, అందులో బైండింగ్, ప్రెసింగ్, డిస్టెనింగ్ మొదలగు అన్నివిభాగాలు ప్రవేశపెట్టవచ్చని, యిందుకు ఎక్కువ విద్యాయోగ్యతగల వారి, శిక్షణవ్యవధికాని, డబ్బుఖర్చుకాని అవసరం లేకుండా పేదలు స్త్రీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చునని సూచించారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లి, విద్యావ్యాప్తం అవుతున్నయీ రోజులలో ప్రజలకు అవగాహన, యీ ప్రచార ప్రచురణ కావటం అవసరమని, యీ ప్రచార సాధనాలయిందా అ అవసరంకూడా తీర్చవచ్చు అన్నారు. శ్రీమతి కోటేశ్వరమ్మ స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ గొట్టిపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

చేతనా ఖాదీ సంస్థలు యీరోజుఉదయం హరిజనోద్ధరణ సభవద్దనే ఆంధ్రదేశ గ్రంథాలయ కార్యాలయాన్ని దర్శించారు. శ్రీ పేతాగారి భూషణం దంపతులిద్దరికి స్వాగతం పలికారు.

పశ్చిమదరు మండలిలో వారికి శ్రీ రాయి కృష్ణ శ్రీమతులు అయ్యదేవర బి. లక్ష్మీపురం సుందరమ్మ, డా. పి. లలితాబాయి గారలు స్వాగతం పలికి పశ్చిమదరుయోధ్రత్ర, పాలపరిశ్రమ, కుట్టు, హిందీ హోదా మొదలగు కార్యక్రమాన్ని పరిచయం చేశారు.

శ్రీ జేకే. ఖాన్ సమాధానంగా మిలో రాష్ట్రంలో [illegible] పెరిగి, విశాల ప్రదేశ రంగంలో అనేక పనులలో కృషిచేసి ఆంధ్ర దేశంతో సంపర్క సంబంధంద్వారా జీవితాన్ని సమన్వయం చేసుకొని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోనే నివాసం ఏర్పాటు చేసుకున్న వారన్నారు.

శ్రీమతి దుర్గాబాయమ్మ సమాధానం తరగతిదాకా బోధనా రుసుం లేకపోవటం, ఎస్. జి. బి. ఎ పిల్లలకు, ఇంకా స్థానిక సంస్థల ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉచితంగా సైనికబడివారికి అర్హ రుసుం చెల్లించే సౌకర్యం లేదు. దాని సౌకర్యాలలో చిన్న. ఇది పరిశీలనలో ఉన్నది. అంతే రు. 1500 లోపు వున్నవారికి పిల్లలకే అర్హ రుసుం కన్నపనవుండేది. ఇప్పుడు ఇంపలర్ అలాయం రు. 2400 కు లోపు వున్నవారందరికీ యీ సౌకర్యం వుంది. ఈ పైన చెప్పిన సౌకర్యాలు ఉన్నత్రిపుర్లలో లేవు. [illegible] అలాగే పరిగణలోని విద్యార్థులలో 20 శాతం మందికి, నగరంలో తరగతులోని విద్యార్థులలో 15 శాతం మందికి పూర్తి ఫ్రీషిప్ కన్నపనవున్నదని. పేద పిల్లలకు [illegible] స్కాలర్ షిప్‌లు కూడా వున్నవి. ఈ కన్నపనులతో [illegible] మొత్తం సుమారు 91 వేల మందికి విద్యార్థులలో, సుమారు పదకు మంది మాత్రమే పూర్తి రుసుం చెల్లించవలసిన వారని మ్యూలంగా గణించబడింది.

ఇప్పుడు పరిస్థితి అంత సౌకర్యంగా పరిశీలించిన పనికి అంటోలన కొనసాగించటం అర్థరహితం అని విదితం కానుందని అభిప్రాయపడుతోంది.

అసెంబ్లీ శీతకాలపు సమావేశం

జరుపకపందుకు శ్రీ ఎల్లమందారెడ్డి విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 4 : తమ కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తేవటానికి అసెంబ్లీ భవనంవద్ద కుసామూహికపాదయాత్ర తలపెట్టిన కొన్ని రాష్ట్రంలోని వ్యవసాయ కూలీలకు అసెంబ్లీ శీతకాలపు సమావేశాన్ని జరుపకుండా ఉండాలని కాంగ్రెసుపార్టీ చేసిన ప్రజాస్వామిక విరుద్ధమైన నిర్ణయం తీవ్ర ఆక్షేపణీయం అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎల్లమందారెడ్డి నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ ఎల్లమందారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, వ్యవసాయ కూలీల కనీస వేతనాలకు సంబంధించి వేజిబోర్డు చేసిన ప్రతిపాదనలు అమలుచేయాలనేది వ్యవసాయ కూలీల ముఖ్యమైన కోర్కె అన్నారు. భూములులేని పేదలకు బంజరు భూముల పంపిణీ, వ్యవసాయ కూలీలకు గ్రామాల్లో ఇండ్లస్థలాల కేటాయింపు వారి ముఖ్యమైన డిమాండ్లు అని వారు కోర్కెలని చెప్పారు.

బడ్జెట్ సమావేశం సందర్భంగా ఫిబ్రవరిలో అసెంబ్లీ సమావేశం అయినప్పుడు సుమారు 20 వేలమంది వ్యవసాయ కూలీలు అసెంబ్లీకి సామూహిక పాద యాత్రలో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. రాష్ట్ర వ్యవసాయ కూలీల యూనియన్‌లో ఇంత వరకు 1 లక్షమంది సభ్యులుగా నమోదు చేయించుకొన్నారని అయన తెలియజేశారు.

—:o:—

జకార్తా, డిసెంబర్ 4 : పశ్చిమ బోర్నియోలో సెమరీజిల్లాలో 340 మంది కమ్యూనిస్టు గెరిల్లాలు ప్రభుత్వ సేనలకు లొంగిపోయినట్టు అంతర్జాతీయ వార్తాసంస్థ నేడు తెలియజేసింది. వారివద్ద కొన్ని ఆయుధాలు కూడా కలవని తెలిపింది.

సిరిపూర్ కాగితం మిల్లుల ఉత్పత్తి

రాష్ట్ర మంత్రుల సంతృప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 5 : మునిసిపల్ పరిపాలన, అటవీశాఖమంత్రి శ్రీ ఎస్. చెంచు రామానాయుడు, కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ బి. వి. నరసింగరావులు ఇటీవల సిరిపూర్ కాగితం మిల్లులను సందర్శించారు.

మిల్లు ఉపాధ్యక్షుడు, మేనేజరు శ్రీ భండారి మంత్రుల స్వాగతం చెప్పారు. మిల్లులోని వివిధ విభాగాలను అవి పనిచేస్తున్న తీరును ఆయన వివరించారు. ప్రస్తుతం రోజూ నూరు టన్నుల కాగితం ఉత్పత్తి అవుతున్నదని, రెండు సంవత్సరాలలో రోజుకు రెండు వందల టన్నుల మేరకు ఉత్పాదకశక్తి పెంపుదల కాగలదని ఆయన చెప్పారు. ముడిసరుల్లో కొరత కలదన్నారు.

ఆధ్యక్షభావిలో ముడిసరుల్లో కొరతతొలగవచ్చునని, అటవీశాఖవారు జిల్లాలో ఎక్కువ ప్రాంతంలో వెదుళ్ళు, యూకలిప్టస్ తోటలు వేస్తున్నారని మంత్రి చెప్పారు.

మిల్లులో మూడువేల మంది పనిచేస్తున్నారని, వారిలో రెండువేలమంది శాశ్వత సిబ్బంది అని మిగిలినవారు అవసరమైనపుడు పనిచేసేవారని మేనేజర్ చెప్పారు.

మంత్రులు సిల్క్ ఫ్యాక్టరీని సందర్శించారు. మేనేజరు వారికి ఫ్యాక్టరీని చూపించారు. రోజుకు అయిదు టన్నుల ఆర్టిఫిషియల్ సిల్క్ నూలు ఉత్పత్తి జరుగుతున్నదని, వివరికరుకు అయిన సిల్కు, నైలాన్, టెర్లన్ 25000 ల పీటర్లు తయారవుతున్నదని చెప్పారు.

మిల్లుల నిర్వహణకు మంత్రులు సంతృప్తి ప్రకటించి, ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

—:o:—

ఉపాధ్యాయుల పదవి విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా ఉండాలని సంఘాల విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 4 : ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలకు తగ్గిస్తూ ప్రభుత్వంవారు యిటీవల చేసిన నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్ వారు, కృష్ణాజిల్లా ఉపాధ్యాయ గిల్డ్ వారు తమ విస్వారణలును వ్యక్తపరచారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి నిన్న వారు సమిష్టిగా ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయుల అందోళన జరిపిన అనంతరం మొదట పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా ఉండాలని నిర్ణయించడం జరిగిందని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. అయితే ఉపాధ్యాయులు ఉపాధ్యాయులేవరు యింత వరకు అనుభవించలేదు. ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా ఉండాలని కోరారు సంఘం కూడా సిఫారసు చేసిందని, 65 సంవత్సరాల దాకా పొడిగించడానికి ఏర్పాటును కూడాసూచించారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో శిక్షణపొందిన ఉపాధ్యాయుల కొరత కలదని అందువల్ల 55 సంవత్సరాలుగా చేసిన నిర్ణయాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని వారు కోరారు. 1968—69 నుంచి కొత్త సంఘం సిఫారసులను అమలు పరచవలసిందిగా కోరారు.

—:o:—

8 వ కాలం తరువాయి

చెప్పేది లేదనీ ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా కాంగ్రెసు సభ్యుల ఎన్నిక రాజీపద్ధతిని సమాలోచనలు అంత్యరలో తేలేవి కనీసం 200 నుంచి 380 దాకా వున్న జిల్లా కాంగ్రెసు సంఘాల సభ్యుల ప్రాతినిధ్యం విషయంలో కనీసం వారం రోజులయినా కూర్చొని రాత్రి బగళ్లు పనిచేస్తే, తేలవచ్చునని, అది తేలిన తరువాతనే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరగాలని తాము అన్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

"అవతలి వారు కలిసి వస్తే సరేసరి, లేదా ఎన్నికోద్యోగి సమావేశం పిలవక పోతే శ్రీ లలిత సేన్ అధ్యక్షతనే ఎన్నిక జరుగుతుంది. సమావేశం మటుకు డిసెంబరు 14 వ జరగటం ఖాయం. ఇప్పుడు ఎన్నిక జరుగకపోతే పంగ్లీ కాంగ్రెసు సమావేశానికి ఆంధ్ర ప్రతినిధులు వెళ్లటానికి సాధ్యపడదు. అక్కరలేదని అనుకుంటే మరి కొన్నాళ్లయినా ఎన్నిక వాయిదా పడవచ్చు. నీలంసంజీవరెడ్డి 11 వ తేదీకే వస్తున్నారు. 14 వ తేదీ వరకూ వేచిఉండాలని ఆయన వారు, అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసులోని మూడువంతుల జిల్లా కాంగ్రెసు సంఘాలలో మూడువంతుల మంత్రివర్గంలో మూడువంతుల అని కూడా ప్రత్యర్థివర్గం తమ ఆందోళన ద్వారా పువాదులు పెడ్తున్నారేమో అని ఒక విలేకరి అనగా తమ మంత్రివర్గంలో ఎందరుండాలి ఎవరుండాలి—, అనే కథంతా నిర్ణయించుకోవలసింది తాము గాని, యితరులు కాదనీ, కోర్కెగానీ పనంజసంగా వున్నంతవరకే పరిశీలించవలసివుంటుంది గానీ, అది ఒక గీటు దాటిన తరువాత సమంజసం కాబోదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కాంగ్రెసులోనుంచి వారి చిత్తం కొద్దీ వెళ్ళి పోదలచుకొంటే తాము వారిని వుండమని బలవంతం చేయనవసరం లేదనీ, పోయేవారినీ ఎవరూ ఆపలేరనీ అయితే తమ విమిత్తంగా పోవటం జరిగిందనే మాట తమకు రావటం యిష్టం లేదనీ ముఖ్యమంత్రిలో ప్రత్యేక బదులుగా చెప్పారు. అందువలనే, పభ్యత్వాన్ని బట్టి ప్రత్యర్థివర్గానికి సహజంగా రావలసిన స్థానాలకన్నా హెచ్చు ప్రాతినిధ్యం ఇవ్వటం జరిగిందనేటటువంటి మాట పడేవేడే తాము చెప్పవలసి వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ నెల 12 వ తేదీలోపునే, మీరు సర్వ వ్యవహారాలు పరిష్కారం చేసి రాజీనామాకుంటామని ఢిల్లీలో పెద్దలకం హామీ యిచ్చి ఇక్కడకు వచ్చిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరగకపోతే పంగ్లీ కాంగ్రెసు సమావేశానికి ఆంధ్ర ప్రతినిధులు వెళ్లటానికి సాధ్యపడదు. అక్కరలేదని అనుకుంటే మరి కొన్నాళ్లయినా ఎన్నిక వాయిదా పడవచ్చు. నీలంసంజీవరెడ్డి 11 వ తేదీకే వస్తున్నారు. 14 వ తేదీ వరకూ వేచిఉండాలని ఆయన వారు, అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసులోని మూడువంతుల జిల్లా కాంగ్రెసు సంఘాలలో మూడువంతుల మంత్రివర్గంలో మూడువంతుల అని కూడా ప్రత్యర్థివర్గం తమ ఆందోళన ద్వారా పువాదులుపెడ్తున్నారేమో అని ఒక విలేకరి అనగా తమ మంత్రివర్గంలో ఎందరుండాలి ఎవరుండాలి—, అనే కథంతా నిర్ణయించుకోవలసింది తాము గాని, యితరులు కాదనీ, కోర్కెగానీ పనంజసంగా వున్నంతవరకే పరిశీలించవలసివుంటుంది గానీ, అది ఒక గీటు దాటిన తరువాత సమంజసం కాబోదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కాంగ్రెసులోనుంచి వారి చిత్తం కొద్దీ వెళ్ళి పోదలచుకొంటే తాము వారిని వుండమని బలవంతం చేయనవసరం లేదనీ, పోయేవారినీ ఎవరూ ఆపలేరనీ అయితే తమ విమిత్తంగా పోవటం జరిగిందనే మాట తమకు రావటం యిష్టం లేదనీ ముఖ్యమంత్రిలో ప్రత్యేక బదులుగా చెప్పారు. అందువలనే, పభ్యత్వాన్ని బట్టి ప్రత్యర్థివర్గానికి సహజంగా రావలసిన స్థానాలకన్నా హెచ్చు ప్రాతినిధ్యం ఇవ్వటం జరిగిందనేటటువంటి మాట పడేవేడే తాము చెప్పవలసి వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ నెల 12 వ తేదీలోపునే, మీరు సర్వ వ్యవహారాలు పరిష్కారం చేసి రాజీనామాకుంటామని ఢిల్లీలో పెద్దలకం హామీ యిచ్చి ఇక్కడకు వచ్చిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరగకపోతే పంగ్లీ కాంగ్రెసు సమావేశానికి ఆంధ్ర ప్రతినిధులు వెళ్లటానికి సాధ్యపడదు. అక్కరలేదని అనుకుంటే మరి కొన్నాళ్లయినా ఎన్నిక వాయిదా పడవచ్చు. నీలంసంజీవరెడ్డి 11 వ తేదీకే వస్తున్నారు. 14 వ తేదీ వరకూ వేచిఉండాలని ఆయన వారు, అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసులోని మూడువంతుల జిల్లా కాంగ్రెసు సంఘాలలో మూడువంతుల మంత్రివర్గంలో మూడువంతుల అని కూడా ప్రత్యర్థివర్గం తమ ఆందోళన ద్వారా పువాదులుపెడ్తున్నారేమో అని ఒక విలేకరి అనగా తమ మంత్రివర్గంలో ఎందరుండాలి ఎవరుండాలి—, అనే కథంతా నిర్ణయించుకోవలసింది తాము గాని, యితరులు కాదనీ, కోర్కెగానీ పనంజసంగా వున్నంతవరకే పరిశీలించవలసివుంటుంది గానీ, అది ఒక గీటు దాటిన తరువాత సమంజసం కాబోదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

కాంగ్రెసులోనుంచి వారి చిత్తం కొద్దీ వెళ్ళి పోదలచుకొంటే తాము వారిని వుండమని బలవంతం చేయనవసరం లేదనీ, పోయేవారినీ ఎవరూ ఆపలేరనీ అయితే తమ విమిత్తంగా పోవటం జరిగిందనే మాట తమ

సైప్రస్‌నుంచి గ్రీస్, టర్కీ సేనల ఉపసంహరణ

నిక్సా, డిసెంబర్ 5:

సైప్రస్‌లో 1960 స్వాతంత్ర్య ఒప్పందాలకింద ఉందబడిన గ్రీక్, టర్కీ దళాలు మరియు మిగతా గ్రీక్, టర్కీ దళాలన్ని 45 రోజుల లోగా ఉపసంహరిందబడతాయని గ్రీస్ ప్రభుత్వం నిన్న యిక్కడ ప్రకటించింది.

టర్కీ, గ్రీస్ నిన్న మధ్యాహ్నం ఒప్పందం ప్రకారం సైప్రస్‌పై తాము ఏకాధికారమన్నింటిని టర్కీ రద్దుచేసుకుంటుందని ఆ ప్రకటన వివరించింది.

సైప్రస్ స్వాతంత్ర్య ఒప్పందం ప్రకారం, ద్వీపంపై గ్రీకులవాటాలు 950కు, టర్కీదళాలు 650కు పరిమితం చేయబడ్డాయి.

సైప్రస్‌లో 10వేల గ్రీస్ సైన్యం ఉన్నదని నికోసియాలో యింటర్ పోల్ వేసిన అంచనాలు పేర్కొంటున్నాయి.

వచ్చే జూన్ నుంచి పిండి ఫ్యాక్టరీ

పాలుకు రెండు కోట్ల రూపాయల మేరకు ఉత్పత్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 4: నవరాంధ్ర పారిశ్రామికవాడలోకంటే 38 లక్షలతో లక్ష్మీ స్పిన్నింగ్ ఫ్యాక్టరీ నెలకొల్పారు. దాని తాలూకు మొక్కజొన్న పిండిపదార్థం తయారు చేసే విభాగం వచ్చే జూన్ నుంచి ఉత్పత్తి ప్రారంభిస్తుందని ఫ్యాక్టరీ సాంకేతిక సలహాదారుడు శ్రీ ఎస్.ఎన్. రావు తెలియజేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని సంకరజాతి మొక్కజొన్నపంచి పిండిపదార్థం తయారుచేయడం జరుగుతుందని పత్రికావిశేషరులతో ప్రసంగిస్తూ శ్రీ రావు చెప్పారు. ఈ పిండి పదార్థం అనేకమైన పారిశ్రామిక, గృహోపయోగకర ఉత్పత్తులలో వినియోగించవచ్చు. మొదటి దశలో ఈ కర్మాగారం పాలుకు రెండు కోట్ల రూపాయల మేరకు ఉత్పత్తి కొనసాగిస్తుంది. మూడువందలమందికి పని కల్పిస్తుంది.

నెలకు 15 వందల టన్నుల మొక్కజొన్నలు కావలసి ఉంటాయి. అది క్రమంగా 3600కు టన్నులకు చేరుతుంది.

రైతులతో సంబంధం కల్పించుకోవడానికి పథకం రూపొందించినట్టు చెప్పారు. రైతుకు మంచి ఆదాయం లభింపజేయడానికి ఎక్కువ పంట పండించడానికి అతనికి కావలసిన సహాయం చేయడం జరుగుతుంది. సరఫరైన రకాలు అతని పరుకు కొనుగోలుచేస్తారు. సంకర జాతి మొక్కజొన్న పెంపుదలకు వ్యవసాయ శిక్షణకూడా నిర్వహిస్తారు.

ఈ పథకం అమలులోకి వచ్చేలోగా వచ్చే రాబిపంటకాలంలో ఆరువేల టన్నులు సంకర జాతి మొక్కజొన్నలను కిరీదు చేయాలని కంపెనీవారు భావిస్తున్నారు. "హైబ్రిడ్ మొక్క" "డక్కన్" లేక రంజిత్ రకాలను కిరీదుచేస్తారు.

సబ్సిడియరీ బ్యాంక్ ఆఫీసర్‌ల సంఘం

హైదరాబాద్ సమావేశంలో తీర్మానాలు

హైదరాబాద్, డిసెంబర్ 4: స్టేట్ బ్యాంకుకు చెందిన అనుబంధ (సబ్సిడియరీ) బ్యాంకుల ఆఫీసర్‌లు, హైదరాబాదులో రెండు రోజులుగా సమావేశమై సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘం రిజిస్టర్డు కార్యాలయం హైదరాబాద్‌లో ఉంటుంది.

స్టేట్ బ్యాంకుకు చెందిన సబ్సిడియరీ బ్యాంకులలో ఆఫీసర్‌లందరూ ఈ సంఘంలో ప్రత్యక్ష సభ్యులు అవుతారు. 45 మంది సభ్యులతో ఈ సంఘానికి ఒక కేంద్రమండలి కూడా ఉంటుంది. వీరిమంచి మరో 19 మందితో ఒక కార్యవర్గం ఏర్పాటవుతుంది.

సబ్సిడియరీ బ్యాంకులను స్టేట్‌బ్యాంకులో తక్షణం విలీనం చేయాలని ఒక తీర్మానంలో వారు కోరారు.

ప్రస్తుత అక్రమ ప్రమోషను విధానం అవినీతిమయమనీ, జూనియర్ గ్రేడ్ ఆఫీసర్ ఉద్యోగాలను రద్దుచేయాలనీ, 1600 పరకు జీతం, భత్యం ఇతర చెల్లింపులు లభించే ఉద్యోగులకు వర్క్‌మెన్ నిర్వచనం వర్తించే విధంగా పారిశ్రామిక వివాద చట్టమును సవరించాలనీ, వీరు ఆమోదించిన కోర్కెల జాబితాలో ప్రధానమైన కొన్ని అంశాలు.

సుప్రసిద్ధ విశ్వవిద్యాలయం సెంటిలరీ హాలులో జరిగిన 19 వ రాష్ట్రీయ ఉద్యమ సమావేశపు ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో తీసిన ఈ ఫొటోలు ఆయనతోపాటు సహకారులు ప్రతినిధులను కూడ చూడవచ్చు.

పాక్ గూఢచారికి కఠిన శిక్ష

బెంగుళూరులో జడ్జితీర్పు

బెంగుళూరు, డిసెంబర్ 5: హిందూస్థాన్ విమాన సంస్థ గూఢచారి కేసులో మహమ్మద్ రహమతుల్లాకు మూడు సంవత్సరాలు కఠిన శిక్ష చెప్పారు.

1965 సెప్టెంబర్‌లో పాకిస్థాన్ తరఫున సంభవించిన పోరాట కాలంలో ముఖ్య మైన వైర్‌లెస్ సమాచారాన్ని పాకిస్థాన్‌కు రహమతుల్లా అందజేశాడు.

రహమతుల్లా యుల్సూర్‌లో రేడియో మెకానిక్‌గా పనిచేశారు.

తనకు ఏమీ తెలియదన్న రహమతుల్లా వాదాన్ని రెండవ అదనపు జిల్లా సెషన్సు కోర్టు వారు త్రోసివేస్తూ వారు.

రహమతుల్లా యిప్పటికి జైలులో 26 నెలలనుంచి ఉన్నారు.

వైర్‌లెస్ పరికరాలను ఉపయోగించడం ద్వారా విమానదళం గమనానికి సంబంధించిన సమాచారాన్ని రహమతుల్లా శత్రువులకు అందజేశారని ప్రాసిక్యూషన్‌వారి కథనం.

రక్షణదళాలకు అవసరమైన సామాగ్రి సన్నాలు చేయకుండా హెచ్.ఎ.ఎల్. విమానాన్ని పాడు చేశాడని కూడా పేర్కొన్నారు.

కరాచీకి వార్తలు సంపుతున్నప్పుడు రహమతుల్లాను వారంటు అధికారి పట్టుకున్నారు.

రహమతుల్లా యింట్లో కొన్ని పాటలు, ఉత్తరాలు కూడా దొరికాయి.

——o:o——

పూజాస్థలాలకు నీటిపంపులు

ఉచితంగా ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాదు, డిసెంబరు 5: రాష్ట్రంలో అన్ని మతాలకు చెందిన పూజా స్థలాలకు ఒక్కొక నీళ్లకుళాయి కనెక్షనులను ఉచితంగా ఏర్పాటు చేయాలనీ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

అన్ని మసీదులకు, దేవాలయాలకు ఒక నీటిపంపును ఉచితంగా ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందనీ, అయితే వాటి నుంచి, ఆక డ ఉండే వారికి గాని, దుకాణాలు మొదలైన వాటికిగాని వేరే ఎక్సటెన్షన్‌లు అనుమతించబడవనీ ఈ నెల ఒకటవ తేదిన ఒకప్రకటన ప్రకటన ద్వారా తెలియ చేయబడింది.

చెక్కెరపై పాక్షిక కంట్రోలు తొలగింపు విధానం

కనీసం 3 నెలలు అయినా అమలుచేసి చూడాలని జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 5: ఇటీవల పాక్షికంగా కంట్రోలు తొలగించిన మీదట పెరిగిన పంచదార ధర వచ్చే ప్రజ్వరినాటికి మామూలు స్థాయికి తగ్గగలదని కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ పర్యవసభ్య సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ జగ్‌జీవన్‌రామ్ పాక్షికంగా కంట్రోలు తగ్గింపు విధానం కొంత కాలం— కనీసం మూడేళ్ళ పాటు—ఎలా పని చేస్తుందో చూడాలని అనారు. అప్పుడే పాక్షిక కంట్రోలు తగ్గింపు విధానం ఫలితాలు అవగతం కాగలవన్నారు.

మాతన విధానం నవంబరు 23 వ తేదీన అమలులోకి వచ్చింది కాని విడుదల చేయబడిన పంచదార మార్కెట్టుకు ఇంకా చేరుకోలేదని యీ మధ్య కాలంలో కొన్ని ప్రాంతాలలో ధరలు పెరిగినవనీ ఆయన పేర్కొన్నారు.

చక్కెర విధానం పై చర్చలు ప్రారంభిస్తూ శ్రీ కాశీనాథ్‌పాండే ఖండసారీ, బెల్లం పరిశ్రమల పోటీ వలన చక్కెర పరిశ్రమకు పరిశ్రమ చెరుకు అందకపోవటంలో క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దానివలన అనేక మిల్లులు మూసివేయబడటం పరిశ్రమలో నిరుద్యోగం ఏర్పడటం జరిగిందని అన్నారు.

రాజ్యసభలో భాషాసమస్య

(1 వ పేజీ తరువాయి)

మొత్తం ఉత్తరప్రదేశ్‌లో ఏర్పడే ఒడుదొడుకులకు తాను బాధ్యత వహించబోనని శ్రీ రాజనారాయణ్ "అల్టిమేటం" ఇచ్చారు. ఇంస్టిక్షనును కొనసాగించాలన్న దిల్లీకు నిరసనగా రైల్వే పరీక్షలకు అంతరాయం కలుగ చేస్తానని ఆయన బెదిరించారు.

శ్రీ హోధి మాట్లాడుతూ నేడుగాని, రేపుగాని, ఇలాంటి సమావేశం ఏర్పాటు అవుతుందని ప్రధానమంత్రి తరఫున తాను హామీ ఇవ్వలేనని, ఏదైనా శ్రీ రాజనారాయణ్ అభిప్రాయం ప్రధానమంత్రికి చెబుతానని అన్నారు.

బిల్లు ఉప సంహరిస్తే బాగుండన్న నిర్దిష్టమైన హామీ లభించనందుకు నిరసనగా తాను వాకౌట్ చేస్తున్నానని శ్రీ రాజనారాయణ్ అన్నారు. ఏదైనా సంఘటనలు జరిగితే తాను బాధ్యుడను కాబోనని ఆయన అధికార పక్షీయులను హెచ్చరించారు.

శ్రీ రాజనారాయణ్ సభవిడిచిపోగానే వెళ్లి శ్రీ మోహన్ ధారియా (కాం) లేచి మాట్లాడుతూ ఒక సభ్యుడు అంతరాయం కిస్తూ విడిగా మాట్లాడడానికి ఏ విధంగా అనుమతించారని ప్రశ్నించారు. సభాధ్యక్షుడు అన్నిపక్షాల ప్రతినిధులసమావేశం ఏర్పాటు చేసి సభాకార్య వ్యవహారాల నిర్వహణ విధానాన్ని గురించి చర్చించవలన్నారు. ఎవరూ ఈ విధంగా వెళ్లిపోవడానికి అనుమతించరాదన్నారు.

నేడు భోజన విరామ సమయం ఆనంతరం సభ మళ్లీ సమావేశమైనప్పుడు శ్రీ రాజనారాయణ్ తన ప్రసంగాన్ని కొనసాగించబోతుండగా, ఉపాధ్యక్షురాలు శ్రీమతి సైలట్ అల్వా బోక్యం చేసుకొని కార్మిక, ఉద్యోగశాఖా మంత్రి ఈ బిల్లును ప్రవేశపెడితే నరకు చేరి ఉండాలని కోరారు.

అధికార భాషాబిల్లు ఉపసంహరించాలన్న తన వాదాన్ని శ్రీ రాజనారాయణ్ పునరుద్ఘాటిస్తూ ప్రభుత్వం పైఖరి తీవ్ర పరిణామాలకు దారి తీయ గలదని హెచ్చరించారు.

ప్రధానమంత్రి అన్ని పక్షాల సభ్యులను కలుపుకొని ఆమోద ప్రదమైన పరిష్కారం సాధించ గోరుతున్నారని శ్రీ పటేల్ చెప్పినప్పుడు అయనకు అప్పుడు ఆశలు కట్టుకోకండి అని శ్రీ లర్జున్ బఠోరా (కాం) అన్నారు.

శ్రీ రాజనారాయణ్ ఇంకా తన మాట్లాడుతూ ఉండగా ఉపాధ్యక్షురాలు శ్రీమతి సైలట్ అల్వా బోక్యం చేసుకొని, శ్రీ పటేల్ ఈ పరికి హామీని అంటబెట్టినందున సభ కార్యక్రమాలకు సహకరించ వలసిందిగా కోరినందుకు ఇక తాను అనుమతించనన్నారు. అప్పుడు సభ్యుడు వాకౌట్ చేశాడు.

వంతెన కూలి 60మంది మృతి

మెక్సికోసిటీ, డిసెంబరు 5: నిన్న ఇక ఒక ఒక వంతెన కూలిపోయిన ఫలితంగా 60 మంది పనివారు మృతిచెందారు. ఈ వంతెన టకోమిలకోటివారులో ఒకలోయపై నిర్మించబడింది. వంతెన కూలటంతో, పనివారు కాంక్రీటు, బురదలో కూరుకుని పోయారు.

వంతెనపై వున్న 12 మంది కిందపడి పోయి మృతిచెందారు. 48 మంది కింద బురదలో పూడ్చివేయబడ్డారు. ఇచ్చటంగా చనిపోయినది ఎంతమందో నిర్ధారణ జరుగలేదు.

సహాయదళంవారు 4గురు మనుష్యులను రక్షించారు. 8 మంది దేహాలను బయటకు లాగారు.

ఆసియా దేశాల మనుగడకే వియత్నాంలో అమెరికా పోరు

జాన్సన్ ఉద్ఘాటన: తనవిధాన వ్యతిరేకులు శత్రువుకు తోడ్పడుతున్నారని వివరణ

వాషింగ్టన్, డిసెంబరు 5:

అమెరికా అధ్యక్షుడు జాన్సన్, తన వియత్నామ్ విధానాన్ని విమర్శిస్తున్న వారిని, రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు హిట్లర్, ముసోలినీలను కోసియాడినవారితో పోల్చారు.

వియత్నామ్‌లో అమెరికా సైన్యాలుపుండటం అమెరికా భద్రతకు అవసరమన్న తన అభిప్రాయాన్ని చాలామంది అంగీకరించడంలేదని, అమెరికాకు గల బాధ్యతల నుంచి సులభంగా తప్పుకోవాలని వీరు భావిస్తున్నారని నిన్న ఇక్కడ జరిగిన విదేశాంగ విధాన సమావేశంలో మాట్లాడుతూ జాన్సన్ చెప్పారు.

ఇటువంటి పని హిట్లర్ కాలంలోను, ముసోలిని కాలంలోను చేశారని, మనియం మిలిపోకుండానే భద్రతకు ప్రమాదం చేకూర్చడం ముఖ్యమని ఇట్టి ఆలోచనలని ఆసియా ఖండంలో నివసిస్తున్న సగం జనాభా అనిశ్చిత పరిస్థితిలో జీవిస్తున్నప్పుడు ప్రపంచంలో శాంతి పుండదనిలయిన హెచ్చరించారు.

చైనా ప్రమాదం వల్ల భయపడుతున్న ఆసియన్లకు, అమెరికా సహాయం అభయ మిచ్చిందని ఆయన అన్నారు.

జాన్సన్ తన ప్రసంగంలో ఇంకా యిలా చెప్పారు:

"దక్షిణ వియత్నాంకు అమెరికా ఇచ్చిన వాగ్దానం సుస్థిరమైన శాంతిసాధనకు కవచం వంటిది. ప్రస్తుతం వియత్నాంలో కొనసాగుతున్న దేనికి ఆధిపత్యం సిద్ధాంతాన్ని దెబ్బ కొట్టడం. ఈ సిద్ధాంతానికి దక్షిణ వియత్నాం లభికాబోదు.

"దక్షిణ వియత్నామ్‌లో కమ్యూనిస్టులు విజయం పొందితే, వారు ఒక దేశం తర్వాత మరొకటి ఆక్రమించడ ప్రయత్నిస్తారు. గత కొద్ది సంవత్సరాల క్రితం లగ్జీయాసీయా కేవలం తొగోలిక పదంగా వున్నది. తానిలోని దేశాలన్ని అంతరంగిక సమస్యల్లో మునిగి వున్నాయి. ఇందులో ముఖ్యమైన సమస్య చైనానుంచి ముప్పు. ఈ భయం అనే వ్యాధి వల్ల ఆ దేశాల ప్రజలు అభివృద్ధి చెందలేక పోతున్నారు. కాని ఇప్పుడు పరిస్థితి కొంతవరకు మారింది. వియత్నామ్‌లో మనం కృత నిశ్చయంతో వుండటమే ఈ మార్పుకు కారణం.

"20 నిమిషాల క్రితం మాదు అమెరికా అధ్యక్షుడు అమెరికాకు చెందిన ఒక ప్రముఖ పత్రికా యజమానుల మధ్య ఈ విషయం చెప్పారు. అదేమంటా ఈరోజు తమ దేశాల మనుగడకు అమెరికా వియత్నామ్‌తో వుండటం అవసరమని ఆసియా నాయకులు భావిస్తున్నారు.

"ఏ దేశమైనా, వియత్నామ్ పరి దురాక్రమణకు గురి అయితే, అమెరికా జోక్యంగా రాగలదని గత 20సంవత్సరాలుగా మన నాయకులు చెబుతున్నారే.

"మా నాయకులు అమెరికా వియత్నామ్‌తో వుండటం ఆసియా దేశాల మనుగడకే

గంటల పంచాంగం

శ్రీప్లవంగనామ సం. మార్గశిర శు. పంచమి 1967 సం. డిసెంబరు 6 బుధవారం బుధ : పంచమి : వ. 10.8, శ్రవణం : సా. 4.16, వర్జ్యం : రా. 8.23 మొదలు 10.2 వరకు,

1967 సం. డిసెంబరు 7 గురువారం: గురు : షష్ఠి : వ. 10.1, ధనిష్ఠ : సా. 4.57, వర్జ్యం రా. 12.37 మొదలు 2.18 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్లవంగనామ సం. మార్గశిర శు. పంచమి బుధ వారం

సైప్రస్ వ్యవహారం

—:o:—

సైప్రస్ వ్యవహారం కొంత వరకు మార్గంలో పడినట్లే చెప్పుకోవచ్చు. ఇందు మూలంగా ప్రపంచంలో అత్యంత ఉద్రిక్త ప్రాంతాలలో ఒకటి అయిన ప్రాంతంలో యుద్ధం దాకా వచ్చిన పరిస్థితి దాగిపోవడం వల్ల బడిపోయి, ప్రపంచం ఒకిడూర్పు తీసుకొనగలిగింది. ఇప్పుడు గ్రీస్, టర్కీ లనుధ్య కుదిరిన ఒప్పందం మూలంగా సైప్రస్‌నుంచి గ్రీస్, టర్కీలు తమ సేనలను ఉపసంహరిస్తాయి. ఈ ఉపసంహారం 45 రోజులలోగా జరుగుతుందని గ్రీక్ ప్రభుత్వం ప్రకటించింది.

1960లో సైప్రస్‌కు సంబంధించి కొన్ని ఏర్పాట్లు జరిగాయి. ఆ ఏర్పాట్లప్రకారం సైప్రస్‌లో గ్రీస్ 900 సైన్యాన్ని, టర్కీ 650 సైన్యాన్ని పెట్టవచ్చు. ఇప్పుడు ఆ మాత్రం సైన్యాన్ని అట్టిపెట్టి ఉంచి, తక్కిన తమ తమ సైన్యాలను గ్రీస్, టర్కీలు ఉపసంహరించడానికి ఆ మోదం వ్రాసుకున్నాయి. అంతేగాక సైప్రస్‌మీద దండయాత్ర చెయ్యనికూడా టర్కీ హామీ ఇచ్చింది. ఆ హామీకి బదులుగానే సైన్యం ఉపసంహరానికి గ్రీస్ ఆమోదించింది. అభిజ్ఞులు చెబుతున్నదాన్నిబట్టి సైప్రస్‌లో గ్రీక్ సైన్యం 10 వేల దాకా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు బాగానే ఉంది. కాని ఈ మంతనాలలో సైప్రస్‌ను పక్కనే ఉంచి ఆ దేశానికి సంబంధించిన ఏర్పాట్లు కొన్ని జరగడంవల్ల పేచీలు వచ్చాయి. సైప్రస్ అధ్యక్షుడు మెకారియోస్ అటువంటి పేచీలు పెట్టాడు. సైప్రస్‌కు సంబంధించి జరిగిన ఏర్పాట్లలో సైప్రస్‌లోనికి గ్రీక్ జాతీయుల నేషనల్ గార్డ్ అంటూ ఒకటిఉంది. దానిని రద్దు చేయించాలన్న సూత్రం ఒకటి ఈ కొత్త ఏర్పాట్లలో ఆమోదించబడింది. అందుకు సైప్రస్ అధ్యక్షుడు అభ్యంతరం చెప్పారు. అంతేగాక సైప్రస్‌లోని సమితి శాంతిదళం అధికారుల విస్తరణ వ్యవహారాలలోగూడా ఆయన తేడాలు కొన్నింటిని పేర్కొన్నారు.

ఈ స్థితి ఏర్పడినప్పుడు, సిద్ధాన్నం చెడిరాయిందా అన్న భయం అందరికీ వేసింది. సమితి కార్యదర్శి సైప్రస్‌కు, గ్రీస్‌కు, టర్కీకి విజ్ఞప్తిచేశారు. తాను మధ్యవర్తిత్వం వహించి పరిస్థితిని చక్కబరుస్తామని ప్రకటించారు. ఇప్పటి ఈ విజ్ఞప్తిని చెవిని పెట్టి చూచుని వ్యవహరించడానికి గ్రీస్, టర్కీ లేగాక, సైప్రస్ గూడా ఒక విధంగా ఆమోదించడంచేత పరిస్థితి శాంతించకుండా సానుకూల స్థితిలో ఏడింది

ఇప్పుడు సైప్రస్ కొన్ని మరతులు పెడుతున్నది. (1) సైప్రస్ నుంచి టర్కీ, గ్రీస్ సైన్యాలు పూర్తిగా ఉపసంహారం కావాలి (2) సమతి శాంతిబలం అధికారాల విస్తరణ సంగతి ఏమిటో భద్రతామండలి తేల్చిచెప్పాలి. ఆ సందర్భంలో సైప్రస్ సార్వభౌమాధికారాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలి. (3) సైప్రస్ రక్షణకొరకు, ఇతరులు ఆ దేశం వ్యవహారాలలో ప్రమేయం పెట్టుకోకుండా కూడా హామీలు ఇవ్వాలి.

ఇందులో ఏ ఒక్క షరతుగాని నిక్కచురిగా షరతుకాదు. ఒక దేశం ఉన్నదంటే, ఆ దేశం సంగతి ఆ దేశం చూచుకొని గిలిగిం చేలుకుండాలి. ఆ దేశం అల్ప సంఖ్యాకులు ఉంటే, వారి రక్షణకు—ఇప్పుడు ఉన్న ఏర్పాట్లు చాలని ఎక్కువ ఏర్పాటులు కావలసి వస్తుంటే అంతేగాని ఆ దేశం యొక్క సార్వభౌమాధికార భంగ కార్యక్రమాలను ఏర్పాట్లను ఏమి చేసినా, అవి తరిగి ఉపదేశాలను పెంచడానికే మాత్రమే కారణం అవుతాయి

సైప్రస్‌లో ప్రధాన సమస్య అచ్చట గ్రీకుజాతివారి, టర్కీ జాతివారి సయోధ్య సాధించడం. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలవల్ల నేమి, ఆ తిర్వాతి రేగిన ఉద్రేకాల వల్ల నేమి, ఆ సయోధ్యను సమకూర్చడానికి ఇతరులు గాని ఆఖరికి సైప్రస్ ప్రభుత్వం గాని సాధించలేక పోయినాయనే చెప్పవలసి ఉంది నిజంగా ఆ సయోధ్యనే గనుక సాధించబడివుంటే, ఇటీవలి ఉద్రేకాలు తలఎత్తవలసిన అవసరమే కలిగేదికాదు అందువల్ల సైప్రస్ పరిస్థితికి సంబంధించిన అసలు విషయాలను గమనించి, ఆ సమస్యల పరిష్కారానికి ఆ సమస్యతో సన్నిహితి సంబంధం ఉన్న రాజ్యాలవారే గాక, సమితిలోని ఇతర రాజ్యాలు కూడా ఇతోధికమైన కృషిని కొనసాగించవలసి ఉంది.

పైప్ కౌన్సిల్ తీరు తెన్నులు

రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: సైప్ కౌన్సిల్ పనిచేస్తున్న తీరు తెన్నులను నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు నిశితంగా విమర్శించారు.

సైప్ కౌన్సిల్ అధ్యక్షుని యుక్తిపట్టులు సమర్థించి పని చేస్తున్నవారు లభ్ధ ప్రయోజనాన్ని అనేక మంది సభ్యులు ప్రశ్నించారు. పత్రికెయుల సహకారం పొందడానికి అనుగుణ సైప్ కౌన్సిల్ చట్టాన్ని సవరించాలన్నారు. ఈ అంశంపై రెండు గంటలు చర్చ జరుగనున్నారు. చట్టాన్ని రద్దు చేసి పత్రికేయుల సహకారంతో సమర్థవంతమైన సంస్థను ఏర్పాటు చేయాలని కూడా సూచించడం జరిగింది.

సైప్ కౌన్సిల్ పని చెయ్యన్న తీరుతెన్నులపై సభలో ప్రకటన చేయడానికి శ్రీ గంగాశరణ్‌సిన్హా పంసిద్ధతను వ్యక్తపరచారు. సభలో కౌన్సిల్‌కు ఆయిన ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

సైప్ కౌన్సిల్ స్వయం నిర్ణయాధికారం గల సంస్థ అని, సభ్యులు కోరితే కౌన్సిల్‌కు సంబంధించిన సమాచారాన్ని సేకరించి సభ వారి ముందు ఉంచగలమని సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా చెప్పారు.

ప్రముఖ జర్నలిస్టు శ్రీ చలపతిరావు కౌన్సిల్‌లో ఉండి సేవచేయడానికి యిచ్చిన గౌరవేదని, శ్రీ సిన్హా రాజీనామా చెయ్యదలిచారని ఆయితే దేశ క్షేమం వల్ల కౌన్సిల్‌లో ఉండడానికి అంగీకరించారని శ్రీ షా చెప్పారు.

చట్టానికి సవరణ చేసే విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నకు సమాధానం చెప్పుతూ ఉప ముఖ్య మంత్రి శ్రీమతి నందినీ సత్పతి అన్నారు.

చట్టాన్ని సవరించాలన్న సర్కారుగారి అభిప్రాయాల సమాచారాన్ని పరిశీలనలో ఉన్నాయన్నారు.

కౌన్సిల్ అధ్యక్షుడు రాసే సర్వాధికారినని కౌన్సిల్ కేవలం సలహా సంఘం మాత్రమేనన్న భావంతో వ్యవహరిస్తున్నట్లు వచ్చినవార్తలను శ్రీకృష్ణకాంత్ పేర్కొన్నారు.

భారత ప్రధాన న్యాయమూర్తి, కౌన్సిల్ అధ్యక్షులు, రాష్ట్రపతి నామినేట్ చేసిన సభ్యుడు కౌన్సిల్ సభ్యులను నామినేట్ చేశారని మంత్రి శ్రీ షా చెప్పారు.

ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా సభ్యులను నియమించడం జరిగిందన్న శ్రీ నిరేన్ ఘోష్ ఆరోపణను త్రోసిపుచ్చారు.

—:o:—

ఘోష్ మంత్రివర్గంలో కాంగ్రెస్‌చేరే సమస్య

కామరాజ్ విముఖత

న్యూఢిల్లీ, డిశంబరు5—పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ పి. సి. ఘోష్ నాయకత్వాన గల మిశ్రమ మంత్రివర్గంలో కాంగ్రెసు చేరాలన్న సూచనను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వ్యతిరేకించినట్లు తెలియవచ్చింది.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్యఘోష్, రాష్ట్ర కాంగ్రెసు శాసన సభ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సి. చందర్‌లు, బెంగాల్‌లో మిశ్రమ మంత్రివర్గంలో కాంగ్రెసు చేరే అవకాశాలను గురించి నేటి ఉదయం శ్రీ కామరాజ్‌తో చర్చించారని తెలియవచ్చింది.

ఈ చర్చల అనంతరం శ్రీ కామరాజ ముద్రాసు వెళ్లారు. ఆయన 16వ తేదీన ఢిల్లీ తిరిగి రాగలరని భావిస్తున్నారు.

లం, డిసెంబరు 5 : వియత్నామ్‌లో క్రిసమస్ సందర్భాన్ని పురస్కరించుకొని తాత్కాలిక విరమణకు అవకాశం కలిపోలేదని అమెరికా విదేశాంగ శాఖలో వార్తాప్రత్యేక వ్యవహారాల ఉప మంత్రి విలియం బండీ నిన్న ఇక్కడ తెలియజేశారు.

"పాత్ కు ఇచ్చిన హెలికాప్టర్ సైనిక సహాయం కాదు"

రష్యా స్పష్టీకరణ: కేవలం వ్యాపారరీత్యానే అమ్మినట్లు భారత్‌కు జవాబు

న్యూఢిల్లీ, డిసెంబరు 5 :

పాకిస్తాన్‌కు తాము అమ్మిన 12 ఎం. 1-6 రకం హెలికాప్టర్ ఎలాంటి సైనిక సహాయం క్రిందికిరాదనీ, దీనిని వ్యాపార పరిధిలోనే అమ్మడం జరిగిందనీ భారత దేశానికి సోవియట్ యూనియన్ తెలియజేసినట్లు నేడు రాజ్యసభలో విదేశీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ చెప్పారు.

శ్రీ ఎస్. కె. పి. పాటిల్ ప్రశ్నకు శ్రీ భగత్ జవాబిస్తూ, సమకు అందిన సమాచారాన్నిబట్టి, పాకిస్తాన్‌కు అలాంటి హెలికాప్టర్లు ఒక్కటి మాత్రమే చేరిందని చెప్పారు. ఈ హెలికాప్టర్‌ను పాకిస్తాన్‌కు సరఫరా చేయడాన్ని రష్యాప్రభుత్వ భద్రతా దేశం సమకూర్చిందనీ, దీనికి రష్యా జవాబిస్తూ ఈ హెలికాప్టర్‌ను తాము సైనిక పరికరంగా భావించలేదు, కేవలం వాణిజ్య పరంగా తీసుకువెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేసినదని చెప్పారు.

ఈ హెలికాప్టర్లను ఇంకా పాకిస్తాన్‌కు రష్యా సరఫరా చేయడంపై ప్రభుత్వం విమర్శ చేస్తుందా అని ప్రశ్నించగా, ఈ విషయాన్ని ప్రభుత్వం భద్రతలో పెట్టబడుతుందని శ్రీ భగత్ చెప్పారు.

శ్రీ నిరేన్ ఘోష్ ప్రశ్నకు శ్రీ భగత్ జవాబిస్తూ, భారత దేశానికి విదేశాలనుంచి కొన్ని హెలికాప్టర్లు అందాయనీ, అయితే వీటి సంఖ్యను, వీటిని సరఫరా చేసిన దేశాలపేర్లను తెలియజేసే విలువేదీ చెప్పారు.

శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ హెలికాప్టర్‌కు సంబంధించి ఇంతవరకు ఇటువంటి వ్యాపార లేదనీ రష్యా చెప్పిందన్నారు. అయితే ఇటువంటి సైనికులను తిరుకువెళ్లడానికి ఉపయోగపడినా ఉపయోగపడవచ్చు సన్నారు.

మెక్సికో, డిసెంబరు 4 : మెక్సికో సిటీ పెచ్చరిలు అరుగుతున్న మోటారుకార్ల సందేలో ఒకకారు ప్రమాదానికి లోనయ్యి, పేర్కుకులో పడిన ఫలితంగా ఇద్దరు పేర్కుకుల చనిపోయారు. 8 మందికి గాయాలు తగిలాయి.

రైళ్లనడిపేందుకు అణుశక్తి వినియోగం: భారత్ ఆలోచన: సంకల్పం

శ్రీ ప్రకాశ్ చంద్ర

భారతదేశంలో రవాణా సమస్యలు ప్రబలి అవుతున్నాయి. అయితే ఈసమస్యను పరిష్కరించడానికి అణుశక్తిని ఉపయోగించవచ్చునని, ఆ అణుశక్తి సహాయంతో యీసమస్యను పరిష్కరించవచ్చునని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు.

దేశంలో రైలుమార్గాలున్నాయి. వీనిని ఆవిరిచేత విద్యుద్వంతం చేయవచ్చు. అయితే అందుకు జల విద్యుత్ "గ్రిడ్" లను అణు విద్యుత్ "గ్రిడ్"లను కలుపవలసివుంటుంది. సమిష్టి విద్యుత్ గ్రిడ్‌లను ఏర్పాటుచేయవలసి వుంటుంది.

భారత అణుశక్తి సంఘం వారు ఇటువంటి ఆలోచనచేస్తున్నారు. ఇందుకు సంబంధించి వారు ఒక ప్రతిపాదనను గూడా చేసివున్నారు.

రైల్వేశాఖవారు కూడా ఈప్రతిపాదనను సమర్థిస్తున్నారు.

అంటే ఇది తేలిగ్గా జరిగేపనికాదు. సాంకేతికంగా ఎంతో ఆలోచించాలి. ఎంతోపరిశోధన మీద నడవాలి. ఇప్పుడు రైల్వేలు చాలవరకు "ఆవిరి" మీద నడుస్తున్నాయి. వీనిస్థానంలో 'విద్యుత్' మీద నడిపించడం అంటే పెద్ద పని. ఇప్పుడు ఈపనిజరగడంలేదనికాదు. కొద్దిస్థాయిలో జరుగుతూ వుంది.

కాని ఇచ్చట అణుశక్తిని వాడాలంటే జటిలమైన సాంకేతికపద్ధతుల్లో జరగాలి.

అయినా నిపుణులు ఈ అణుశక్తిని రైల్వే మార్గాలలో ఎందుకు ఉపయోగించాలని అలోచన చేస్తున్నట్లు? అని ప్రశ్నించవచ్చు. ఇందుకు బొగ్గుసమస్య ప్రధానకారణం. బొగ్గు ధర పెరుగుతోంది. వ్యయంతో కూడినసరుకు అవుతోంది. పోనుపోను యీ బొగ్గుధర ఇంకా పెరుగుతుంది. ఎందుచేతనంటే బీహారునుంచి బొగ్గును దక్షిణాదికి, ఇంకాఇతర ప్రాంతాలకు తరలించవలసి వుంటుంది.

అందువల్ల అణుశక్తిని గనుక ఇచ్చట వ్యవహారంలో ఉపయోగంలోనికి తెస్తే, అందువల్ల చాలా కలిసి వచ్చింది. ఇప్పుడు ఎన్నో బళ్లు బొగ్గును మోసుకుపోవడానికి ఉపయోగింపబడుతున్నాయి. అప్పుడు సరుకులు మోసుకుపోవడానికి ఉపయోగపడతాయి.

ఈ సందర్భంగా శాస్త్రజ్ఞులు చేస్తున్న ఆలోచనలూ విధంగా వుంది.

వచ్చే పదేళ్లలోపు దేశంలో అణుశక్తిఉత్పాదకకేంద్రాలను మాలాపద్ధతిలో నిర్మించాలి. అప్పుడు అణువిద్యుత్ పెద్ద పెద్ద మోతాదులలో లభ్యం అవుతుంది.

ఇప్పుడు రాజస్థాన్‌లో కెనెడా సహాయంతో అణువిద్యుత్ కర్మాగారం ఒకటినిర్మింపబడుతున్నది. మహారాష్ట్రంలో తారాపోర్‌వద్ద ఇంకొక కర్మాగారం నిర్మాణం అవుతోంది.

మద్రాసురాష్ట్రంలో కల్పాక్కంవద్ద భారతీయులేసాపజ్ఞగా ఒకఅణువిద్యుత్కర్మాగారాన్ని నిర్మించడానికి సంకల్పించి వున్నారు.

ఈ కల్పాక్కం కర్మాగారంలో బ్రిటిష్ అణుశాస్త్రం సాంకేతిక పద్ధతులు ఆవలంబింపబడతాయి. దానిని "ఫస్ట్ లీడర్" పద్ధతి అంటారు. అటువంటి అణువిద్యుదుత్పాదక కర్మాగారంలో సహజయురేనియం ఇంధనంగా వుంటుంది.

ఇటువంటి యురేనియంను బీహారులో జరిగుడ్డ మిల్లులో సిద్ధంచేస్తున్నారు.

ముందుముందు దేశంలో అణుశక్తి అభివృద్ధి పనులు కల్పాక్కం పద్ధతిలో కొనసాగుతాయి.

అమెరికన్ పద్ధతులను గాని, కెనెడాపద్ధతులను గాని పెద్దగా అనుసరించడం జరుగదు.

ఇప్పుడు దేశంలో చాలా రాష్ట్రాలు అణువిద్యుత్ కర్మాగారాలకోసం "క్యూ"లు కట్టడం జరుగుతోంది. పంజాబు, ఉత్తరప్రదేశ్‌లో ముందే ఆ"క్యూ"లో నిలబడ్డాయి. ఇప్పుడు బిహార్, అస్సాములు వచ్చినుంచున్నాయి.

కాశ్మీర్‌లో విద్యుత్‌కొరత అధికంగావున్నదనుక, ఆంధ్రప్రదేశ్‌లో ఒక అణువిద్యుత్ కర్మాగారాన్ని నిర్మించడం బాగుంటుందని కొంతమంది నిపుణులు సూచనలు చేస్తున్నారు.

ఇదిఇట్లా వుండగా రాజస్థాన్ మరికొన్ని ఉరేనియం గనులు కన్పించాయి. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఇంకో అణుశక్తి కర్మాగారాన్ని కడితే బాగుంటుందని ఇంకో ఆలోచనకూడా వుంది.

అణుశక్తిశాఖ వారు, వచ్చే కొద్దిసంవత్సరాలలో దేశంలో సుమారు 10 అణుశక్తికర్మాగారాలను నిర్మించగల్గితే చాలును అనుకుంటున్నారు. అయితే ఇక్కడ గూడా ఒక సమస్య వుంది.

అణుశక్తి కర్మాగారాలవల్ల విద్యుదుత్పత్తికట్టి లాభంలేదు. పెద్దపెద్దవిగా కట్టాలి. మంచి ప్రమాణంలో వుండేట్లు కట్టాలి. అప్పుడు ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి.

అణువిద్యుత్పాదక యంత్రాలసంగతి తెలిసిన ఒక నిపుణుడు ఇట్లా అంటున్నారు: "400 మెగావాట్ల కన్న ఎక్కువలయిన అణుశక్తిని ఉత్పత్తిచేయగల 'రియాక్టర్ల'ను అసిగా పెట్టి మెగావాట్లవరకు శక్తినిఉత్పత్తి చేయగల రియాక్టర్లను స్థాపించుకోగల్గిన పద్ధతిలోనికి వస్తే, అప్పుడు ఖర్చు చాలా కలిసివస్తుంది. అప్పుడు దేశం త్వరితగతిని పారిశ్రామికం కాగల్గుతుంది."

పంజాబు ప్రభుత్వం 1000 మెగావాట్ల శక్తిని ఉత్పత్తిచేయగల్గిన అణువిద్యుత్ కర్మాగారాన్నే వాంచిస్తున్నది.

అణువిద్యుత్ కర్మాగార నిర్మాణ నైపుణ్యంలో కూడా దేశంచాలా ముందుకు పోయింది. ఏపోకాన్నిబట్టి పరికరాలు మాత్రం ఇంకా విదేశాలనుంచి తెప్పించుకోవలసి వస్తే, తక్కిన సామగ్రి అంతా దేశంలోనే ఉత్పత్తి అవుతున్నది. ఆ ఇతర పరికరాలు గూడా త్వరలోనే దేశంలో ఉత్పత్తి కావచ్చు.

మద్రాసు రాష్ట్రంలో నిర్మించబోతున్న కల్పాక్కం కర్మాగారం దాదాపు పూర్తిగా స్వేదేశీయమైన నైపుణ్యంతో, సామగ్రితో నిర్మింపబడుతుంది. తక్కిన నిర్మాణంలోవున్న కర్మాగారాల విషయం అట్లాకాదు. వానిలో విదేశీపాలు ఎక్కువ.

ఈలోగా రాష్ట్రజ్ఞుల దేశంలో ఉరేనియం కోసం అన్వేషణలు సాగిస్తున్నారు. ఇంతవరకు బీహారులో ఆటువంటి క్షేత్రం ఒకటి కన్పించింది. అచ్చట 40 గనులు త్రవ్వవచ్చు. వీనిలో 20 గనుల నుంచి మేలిరకం ఉరేనియం ఇంధనాన్నితయారుచేయుటకు సరుకులభ్యం కావచ్చు నమకుంటున్నారు. ఈసరుకుతోనే జలగుడ్డ మిల్లులో ఇంధనం తయారు చేయబడుతూ వుంది.

ఈ కార్యక్రమాన్ని అంతనూ నిర్వహించాలి అంటే నిపుణులు కావాలి. ఇంజనీర్లు కావాలి. వారికి శిక్షణ ఇవ్వాలి. ఇప్పుడు ఆశిక్షణచేయడానికి, ఎక్కువ మంది అణుశక్తి ఇంజనీర్లను సిద్ధం చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పజాస్వామ్యాన్ని పాడు చేస్తామనే వారి అడుగుజాడల్లో నడవాలా?

లోక్‌సభలో శ్రీ చవాన్ ప్రశ్న: పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం బర్తరఫ్‌లో గవర్నర్ చర్యకు గట్టి సమర్థన

పశ్చిమ బెంగాల్‌లో శ్రీ అజయ్‌ముఖర్జీ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడంలో ఆ రాష్ట్ర గవర్నర్ దేశం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం శ్రేయస్సు దృష్ట్యానే వ్యవహరించారని కేంద్ర హోమ్ వ్యవహారాల మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న లోక్‌సభలో గట్టిగా సమర్థించారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 5 :

శ్రీ చవాన్ ప్రసంగించినంతసేపూ కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు చేయడం, ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహావేశాలతో అడ్డురావడం జరిగింది.

శ్రీ చవాన్ లవ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, మామూలు పరిస్థితులలో అంటే గవర్నర్ పాత్ర స్తబ్ధతగా పున్నప్పుడే, కొన్ని పరిస్థితులలో అది క్రియాశీలమైనదిగా పుంటుందని, పశ్చిమబెంగాల్‌లో గవర్నర్ నిర్వహించినపాత్ర సరిగ్గా ఘనులాంటిదేనని అన్నారు.

రాజ్యాంగరీత్యా గవర్నర్‌కు కొన్ని విశిష్ట అధికారాలు లభించాయని, కొన్నిపరిస్థితులలో గవర్నర్ తన వ్యక్తిగత విచక్షణను ఉపయోగించుకోవలసి వుంటుందని అయన చెప్పారు.

కార్యనిర్వాహకవర్గం లోపాలనవకరుకు సమిష్టిగా బాధ్యతదారుగా వుండేటట్లు చూసే బాధ్యత గవర్నర్‌దేనని, అందుచేత ఆయన రాష్ట్ర మంత్రివర్గం పొరబాటే సవరణలు పెండేదానా వుండేట్లు చూడవలసి వుంటుందని శ్రీ చవాన్ అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో కార్యనిర్వాహక వర్గాన్ని, శాసనసభను ముఖాముఖి తీసుకొని రావడానికి గవర్నర్ ప్రయత్నించారని, అలా చేయడంలో రాజ్యాంగరీత్యా తనకు లభించిన అంపైర్ పాత్రనుఆయన నిర్వహిస్తున్నారని దేశీయాంగ మంత్రి అన్నారు.

తాము అజయ్ ముఖర్జీ మంత్రివర్గాన్ని యింకేమాత్రం సమర్థించబోమని కొందరు వ్యక్తులు గవర్నర్‌కు తెలియపరిచారని, ముఖ్యమంత్రికి ఏమాత్రం మెజారిటీ లేదన్న విషయం గవర్నర్‌కు తెలుసునని, అయినప్పటికి మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయలేదని, శాసనసభ సమావేశాన్ని కాస్తముందుగా ఏర్పాటు చేయాలని మాత్రమే కొరారని ఆయన చెప్పారు.

ఈ దశలో ఒక ప్రతిపక్ష సభ్యుడు రేపే రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడానికి రెండు రోజులముందుగా ఆ విషయమై ముఖ్యమంత్రితో సరులు జరిపిన విషయం నిజమేనా అని అడిగారు. తన సహచరులతో సంప్రతించి, శాసనసభ తేదీని ముందుకుమార్చగలమని ముఖ్యమంత్రి చెప్పినమాట కూడా వాస్తవమేనా అని ఆయన అడిగారు. అలా అయితే, గవర్నర్ తొందరపడి ఆ చర్యను ఎందుకు తీసుకోవలసి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

దానికి శ్రీ చవాన్ జవాబిస్తూ, గవర్నర్ రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్రాతపూర్వకమైన సర్వసమాచారాన్ని దేనినీ పంపలేదన్నారు.

శ్రీ ఇంద్రజిత్‌గుప్తా : మూజువాణి సంకేతం! మూజువాణి సంకేతం!! ఆ సంకేతం ఎవరిద్వారా సంపబడింది? ఆ అధికారి పేరును మీరు కావాలంటే తెలియపరుస్తాను.

దానిపై శ్రీ చవాన్ మాట్లాడుతూ, ఆ రోజున కూడా (బర్తరఫ్ రోజున) శాసనసభ సమావేశం తేదిని ముఖ్యమంత్రిముందరుంచి జరపనిరిపుంటే గవర్నర్ దానిని పరిశీలించి దానికి సిద్ధపడి వున్నారని, కాని ముఖ్యమంత్రికి సగరంలో యిలత్రా ముఖ్యమైన వ్యవహారాలు చాలా వున్నాయని, కంగారు బడ్డసంఘటన లోకిమరకొంతమంది చేరగలరని భావిస్తున్నారని గవర్నర్‌కు జవాబు సమించిందని తెలిపారు.

శ్రీ చవాన్ ప్రకటనలోని నిజానిజాలను ప్రతిపక్షాలు ప్రశ్నించగా, "యినినాకు తెలిసిన వాస్తవ విషయాలు. మీకు తెలిసినవాటిలో యిని సరిపోకపోతే నేనేమీ చేయజాలను అని ఆయన సమాధానమిచ్చారు.

రాజ్యాంగంలోని 163, 164 అధికరణలను ప్రస్తావించి, వీటి ప్రకారం గవర్నర్ యిష్టాయిష్టాలపై ఏ మంత్రివర్గమయినా అధికారంలో వుండవచ్చునని ఆయన చెప్పారు.

ప్రతిపక్ష సభ్యులొకరు అభ్యంతరం లేవదీస్తూ "రాజ్యాంగ సంబంధమైన శాసనపద్ధతిని వారు ప్రశ్నించడం సంతోషకరమని అదే శ్వాసలో గవర్నర్ బర్తరఫ్ చేయడానికి రాష్ట్రపరిధిలో విశిష్టాధికారాన్ని వినియోగించాలని వారు (ప్రతిపక్షాలు) కోరుతున్నారు అని అన్నారు శ్రీ చవాన్.

"రాష్ట్రపతిని మిమ్మల్నేనా? గవర్నర్‌ను మాత్రం నిలుపుమంటారు జరిగింది! అని ప్రతిపక్షంవారుంటి ఒకరు అనడం వినిపించింది. "అధ్యక్షా! ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలనుని ప్రకటించినవారు అధికారం చేపట్టలేనప్పుడు పోవడమేనా? అని శ్రీ చవాన్ ప్రశ్నించారు.

దానికి శ్రీ ఎ. జి. గోపాలన్ లేచి, కాంగ్రెసు ప్రజలు ప్రజాస్వామ్యంలో శాశ్వత పాలకులే కాదు శాశ్వత ప్రతిపక్షమని మాత్రమే చెప్పి అంతకు ముందు చెప్పినవన్నారు.

"దానిని దానికి ఏమీ లేదా లేదు. "మేము ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తాం. అని ఇక్కడే బహిరంగా చెబుతున్నారు అని శ్రీ చవాన్ అన్నారు.

భారతీయ ప్రజాస్వామ్యం ఏదో కొద్ది మంది వ్యక్తుల దయా దాక్షిణ్యాలమీద ఆధారపడిలేదు. దానికి 50 కోట్ల మంది ప్రజల మద్దతున్నదే అని శ్రీ చవాన్ ప్రకటించారు. ఈ ప్రకటనకు కాంగ్రెసు సభ్యుల హర్షధ్వానాలు చేయగా, "అయితే 9 రాష్ట్రాలలో మీరు అధికారాన్ని కోల్పోయారు. అంటూ ఒక ప్రతిపక్ష సభ్యుడు వ్యాఖ్యానించారు.

రాజ్యసభలో చవాన్ ప్రకటన

రాజ్య సంఘటన ప్రభుత్వం రాష్ట్రపతి పాలన సభలో మెజారిటీని కోల్పోయినప్పుడు గవర్నరు ప్రేక్షకుడిలా చూస్తో కూర్చోరని దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

శ్రీ చవాన్ ప్రసంగానికి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ పరేష్ ఘోష్ లేచి, మీరేనే అడ్డు తొలగిస్తారు రాజ్యాంగ ఉపాధ్యక్షుడిగా క్రిమిలి పదిమంది అల్పా సభ్యుని సభనుంచి సంపించి వేయగలరని ప్రశ్నించారు.

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 4: పశ్చిమబెంగాల్‌లో రాజ్యసంఘటన ప్రభుత్వాన్ని బర్తరఫ్‌చేస్తూ గవర్నరు తీసుకొన్న చర్యను, సమర్థించుతూ నేడు రాజ్యసభలో దేశీయాంగమంత్రి చేసిన ప్రకటనను రాజ్యసభ వోటి వోటుతో ఆమోదించింది. దానికి ముందు సభలో ప్రతిపక్ష సభ్యులు కొందరు వాకౌట్ చేశారు.

గవర్నర్ బర్తరఫ్‌కు భూపేష్‌గుప్తా తీర్మానం

రాజ్యసంఘటన మంత్రివర్గం బర్తరఫ్ చేయడంద్వారా రాజ్యాంగమును ఉల్లంఘించిన పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ధర్మవీరను బర్తరఫ్ చేయాలని ఇదే రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా గట్టిగా కోరారు. గవర్నరును బర్తరఫ్ చేయవలసిందిగా రాష్ట్రపతికి సిఫారసు చేస్తామని ప్రధాన మంత్రి శ్రీ చవాన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

శ్రీ చవాన్ ప్రసంగానికి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ పరేష్ ఘోష్ లేచి, మీరేనే అడ్డు తొలగిస్తారు రాజ్యాంగ ఉపాధ్యక్షుడిగా క్రిమిలి పదిమంది అల్పా సభ్యుని సభనుంచి సంపించి వేయగలరని హెచ్చరించారు.

దానికి శ్రీ చవాన్ స్పందిస్తూ, "ఇప్పుడు నేను ఏ పదవిలోనూ లేదు. "నేనేమి చేయగలను అని అడిగారు. అలా అయితే, గవర్నర్ తొందరపడి ఆ చర్యను ఎందుకు తీసుకోవలసి వచ్చిందని ప్రశ్నించారు.

దానికి శ్రీ చవాన్ జవాబిస్తూ, గవర్నర్ రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్రాతపూర్వకమైన సర్వసమాచారాన్ని దేనినీ పంపలేదన్నారు.

శ్రీ ఇంద్రజిత్‌గుప్తా : మూజువాణి సంకేతం! మూజువాణి సంకేతం!! ఆ సంకేతం ఎవరిద్వారా సంపబడింది? ఆ అధికారి పేరును మీరు కావాలంటే తెలియపరుస్తాను.

దానిపై శ్రీ చవాన్ మాట్లాడుతూ, ఆ రోజున కూడా (బర్తరఫ్ రోజున) శాసనసభ సమావేశం తేదిని ముఖ్యమంత్రిముందరుంచి జరపనిరిపుంటే గవ

★ మార్కెట్ ధరలు ★

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందచేసిన వి 4—12—67 నాడు ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేసిన వ్యవసాయ పంటల టోకు ధరల క్వింటాలు అనగా 100 కిలోగ్రాములు లేదా 220పౌండ్ల పౌనులు నంచి, బర్చులు, పన్నుల మినహా (ధరల రూ.లు, పైసలలో).

1. ధాన్యం:—	పంబర్లు	జి. ఇ. బి—24	కిచిడి	ఎస్.కె.కె	మొవ్వ నన్నాల
	49.50	49.50	49.50	45.50	45.50
	మొలగొలుకులు		అక్కుళ్ళు	నన్నాలు	
			41.50		
2. బియ్యం:—	పంబర్లు	జి. ఇ. బి—24	కిచిడి	ఎస్.కె.కె	మొవ్వ నన్నాల
	78.02	78.02	78.02	71.93	71.93
	మొల గొలుకులు		అక్కుళ్ళు	నన్నాలు	
			66.50		

3. నార:—	1వ రకం	2వ రకం	3వ రకం.
విజయనగరం	88.41	83.06	77.70
ఆముదాలవలస	—	—	—
కలకత్తాలో అస్సాం బాటం			

4. వేరుశెనగ:—	కాయలు	పప్పు	నూనె
విజయవాడ	95.65	143.75	305.50
నంద్యాల			
ఆదోని	—	—	—
కడప	95.00	140.83	—
చిత్తూరు	97.50	145.00	312.50
అనంతపురం	102.00	160.00	329.00
విజయనగరం	—	—	—
తెనాలి	—	—	—
మచిలీపట్నం	100.00	160.00	313.70

5. ఆవరాలు:	కందులు	మినుములు	పెసలు	శనగలు
విజయవాడ	160.00	145.00	120.00	210.00
గుంటూరు				
రాజమండ్రి	—	—	—	—
విజయనగరం	—	145.00	144.00	—
పార్వతీపురం	136.00	147.00	152.00	—
ఒంగోలు	—	153.00	144.00	—

6. తీపిమిపు:	అమెరికన్	ఇండియన్	ముక్కలు	బద్దలు
నేలపాలెం	—	—	—	
మోరి	911.11	—	568.18	772.72

7. బెల్లం:	1వ రకం	2వ రకం	3వ రకం
అవనిగడ్డ	177.70	155.00	141.00
పొందూరు	180.00	160.00	140.00
చిత్తూరు	150.00	135.00	130.00
అడివిలెల్లగూడెం	192.00	120.00	
తుని	160.00	140.00	120.00

8. పసుపు:—	కొమ్ములు	దుంపలు
ధర్మవరం	210.00	226.00
కడప	—	—

9. పప్పుమిర్చి:	లావురకం	సన్నరకం
విజయవాడ	25.00	32.50
రాజమండ్రి	—	—
ఏలూరు		45.00

10. పప్పులు:	ఎర్రపి	నల్లపి
	172.66	165.33

11. చింతపండు:—	పొందూరం		చిత్తూరు	తుని
	1వ రకం	2వ రకం		
	385.00	325.00	325.00	260.00

12. పొగాకు: (ఉత్పత్తి)		180.00

13. పొగాకులు: (1000కి)	పెద్దవి	చిన్నవి
విజయవాడ	35.00	20.00
తెనాలి	25.00	14.00
ఏలూరు	23.00	—
పెద్దాపురం	—	—

14. ఉల్లిపాయలు:—	ఎర్లారి	నాటు	ఇరుపూరు
ఆలపాటిగూడెం	—	—	—
పొందూరుపురం	38.00	30.00	—
కడప	32.77	—	—

15. తొమ్మలు:—	తెల్లవి	నల్లవి
అనంతపురం	—	—

16. నెయ్యి:—	గుంటూరు	930.00	ఒంగోలు 925.00

17. పిట్టి:—	జి. 2 1వ రకం	జి. 2 2వ రకం	పావురకం	నల్లపి: 1వరకం	2వరకం
గుంటూరు			—		
కడప	—	—	200.00	—	—
తుని	—	—	—	210.09	180.00

18. కొబ్బరికాయలు (1000కి)	కొత్తవి	పాతవి
విజయవాడ	3 0.00	520.00
రాజమండ్రి	—	
పాంకొల్లు		

19. వత్తి:—ముంగారి పొరం లక్ష్మి కాకినాడ ఏ. 216 ఎక్స్,
ఆదోని (దూది)
ఆదోని (వత్తి)
ప్రొమ్మరు (వత్తి
గుంటూరు (వత్తి

మద్రాసు మార్కెట్

వెండి ధరలు

కిలో గ్రా.	రు. 5.00—10
వెండి పిండి 10 గ్రాములు	రు. 5—05
వెండి లోకల్ సిల్వర్ కిలోగ్రాం	రు. 475.0

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము	0.00

నగలబంగారం (22 కారెట్లు)

1 గ్రాము	16.00

బంగారం (24 కారెట్లు)

10 గ్రాములు	రు. 162.00

వేరుశనగనూనె

మద్రాసు డ్రంగువిధి ఎక్కడగ 100కిలో గ్రాములు	రు. 3 .00

వేరుశనగ నూనెలు

80 కిలో గ్రాములు	రు. 123-00

ఆముదం

100 కిలో గ్రాములు తిరువత్తూరు	రు. 310.00

కొబ్బరినూనె

కొబ్బరినూనె	1. 110.50
	2. 10 .50
	3 109.50

వేరుశనగ పిండి

72 కిలో బస్తా	38-00

రాష్ట్ర వార్తలు

గుంటూరులో నాటక పోటీలు

'సాధన'కు ప్రథమబహుమతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 1: శ్రీ మాధవ పెద్ది దుర్గాప్రసాదరావు తృతీయ వర్ధంతి సందర్భంగా నవంబర్ 26, 27, 28 తేదీలలో నాటికలు. ఏక పాత్రాభినయం, పాటల పోటీలు నిర్వహించ బడినవి. ఈ కార్యక్రమాలకు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ప్రారంభోత్సవం చేశారు. చివరిరోజున సుప్రసిద్ధరంగస్థల నటుడు శ్రీ బసవరాజు వెంకట సుబ్బారావుకు "నాటక కళా ప్రపూర్ణ" బిరుదు నిచ్చి సత్కరించారు. శ్రీయుతులు బసవరాజు వెంకట సుబ్బారావు టి. వి. జి. కృష్ణమూర్తి, ఎం. కోటేశ్వరరావు, వ్యాయి నిర్దేశకులుగా వ్యవహరించారు.

ఈ క్రింది వారికి బహుమతులు లభించాయి. ఉత్తమ ప్రదర్శన, సాధన ఎస్. డి. ఎ. నటసమాజ్యా (విజయవాడ)

ద్వితీయ బహుమతి: పరాజిత పద్మశ్రీ ఆర్టిస్టు థియేటర్సు (చిలకలూరిపేట)

ఉత్తమ నటుడు: ఆత్మాహుతిలో సుందరం పాత్రధారి కె. శివప్రసాద్ (విజయవాడ.)

ద్వితీయ బహుమతి: కె. ఆంజనేయులు (విజయవాడ.)

ఉత్తమనటి: కుమారి సునంద, కుమారి భారతి.

దుష్టపాత్రధారి: బి. యు. సుహేశ్వర్.

ఉత్తమ హాస్య నటుడు: ఎస్. కబీర్‌దాసు

ఉత్తమ దర్శకత్వం: శ్రీ కిషనీ మంత్రి.

ఉత్తమ రచన: సాధన శ్రీ బీశెట్టి లక్ష్మణరావు ఎస్. డి. ఎ. నటసమాజ్యా (విజయవాడ)

రంగాలంకరణ: ఎస్. డి. ఎ. నటసమాజ్యా (విజయవాడ.)

ఏకపాత్రాభినయం: శ్రీ ఎ. పి. ఎస్. శాస్త్రి

పాటల పోటీలు: శాస్త్రీయ సంగీతం: ఎ. శ్యామ్ సుందర్ (విజయవాడ.)

జాతీయ గీతం: వి. బాలసరస్వతి (గుంటూరు.)

సినిమా సంగీతం: ఎం. రమేశ్ చంద్ర (విజయవాడ.)

ద్వితీయ బహుమతి: నాగప్రసాద్ (గుంటూరు.)

ప్రత్యేక బహుమతులు: పి. హెచ్. జాన్సన్ దేవి జి. శేషగిరిరావు, ఎం. బాల (గుంటూరు.)

పురపాలక చట్టం సభ్యుల హక్కులు

ఏలూరు పురపాలక సంఘంలో చర్చ

ఏలూరు, డిసెంబరు 1: కొత్త చట్టప్రకారం ఎన్నుకొనబడిన పురపాలక సంఘాలలో, ఎన్నుకొనబడిన సభ్యులు, అధికారరీత్యా సభ్యులు ఆల్డర్‌మన్ మొదలైన నామకహక్కుల విషయంలో నేటి మధ్యాహ్నం జరిగిన ఏలూరు పురపాలక సంఘ సమావేశంలో చర్చ జరిగింది.

జిల్లా గ్రంథాలయ సంస్థకు పురపాలక సంఘమునుండి ఇద్దరు ప్రతినిధులను ఎన్నుకునే విషయం సమావేశం ఏర్పాటు చేయబడింది. పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ మోతేకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభంలోనే శ్రీ ఎంగమల్లు శివరామప్రసాద్ ఈ ప్రతినిధుల ఎన్నికలో పురపాలక సంఘమునుండి ఎన్నుకొనబడిన సభ్యులకు మాత్రమే ఎన్నికకు నిలువటానికి గాని, వోటు చేయటానికి కాని హక్కుకలదా, లేక ఆ హక్కులు, అధికారరీత్యా సభ్యులైన నామన సభ్యులకు, ఆల్డర్‌మన్‌గా ఎన్నుకొనబడిన వారికి కూడా ఉన్నవా, అనే విషయమై చట్టంలో ఎలా ఉన్నదని ప్రశ్నించారు. ఈ రెండు విధములైన సభ్యుల మధ్య చట్టంలో కొన్ని విషయాలలో విభేదం నిర్వచింపబడి ఉండడంవల్ల ఈ ప్రశ్న ఉత్పన్నమైనదన్నారు.

చట్టంలో, ఈ ఎన్నికలో, అధికారరీత్యా సభ్యులు, ఆల్డర్‌మన్‌ల విషయంలో ఎట్టి విషేధం లేనందున, వారు ఎన్నికలో పాల్గొనుటకర్హులేయని తమ అభిప్రాయం తెలిపారు.

శ్రీ మాగంటి వెంకటనారాయణ (ఎం.ఎల్.సీ. చట్టంలో ఏది నిర్ధారణగా లేనందున ఈ విషయమై సభ్యత్వంపై పద్దనుండి స్పష్టమైన ఆదేశం తెప్పించవలసి ఉండునని నేటి సమావేశ చర్చనీయాంశంలో, ఎన్నిక జరుపవలెనని లేదని, ఎన్నిక విషయమై వచ్చిన ఉత్తర్వును ప్రస్తావించడం మాత్రం చేయబడినదని, ఈ కారణావలన ఎన్నిక ప్రస్తుతం వాయిదా వేయవలసిందన్నారు.

శ్రీ శివరామప్రసాద్, (గంథాలయ సంస్థ చట్టం ఆమోదింపబడిన వాటికి పురపాలక సంఘాలలో ఎన్నుకోబడిన సభ్యులు మాత్రమే ఉండే రవి, అందువలన, అచట్టంలో ఉద్దేశింపబడిన పురపాలక సంఘ సభ్యులు ఎన్నుకొనబడిన సభ్యులుమాత్రమేలని, వ్యాఖ్యానం చేయవలెనుకాని, ఎన్నికకాని సభ్యుల కాబట్టం వర్తించదని అన్నారు. కొత్త పురపాలక సంఘ చట్టంలో ఎన్నుకొనబడిన సభ్యులకుంటుతర సభ్యులకు కొన్ని పట్ల విభేదం పాటింపబడడం కూడా ఈ సందర్భంలో గమనించాలన్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ, పురపాలక సంఘాలచట్టంలో, ఎన్నుకొనబడిన సభ్యులు, ఆల్డర్‌మన్ అట్లు ఏయేసందర్భాల్లో నిషేధం పాటింపబడవలె స్పష్టంగా నిర్వచింపబడినందున, ఆ సందర్భాల్లో తప్ప, సభ్యులందరికీ ఒకేవి మైన అధికారములు అర్హతలు ఉన్నట్లు భావింపబడాలని అన్నారు. శ్రీ శిర్ల బ్రహ్మయ్య ఎన్నికకు పేర్లు ప్రతిపాదింపబడాలని కోరారు.

తరువాత ఎన్నిక జరిగింది. సర్వశ్రీ పిచ్చిక వెంకట సత్యనారాయణ, ఎం. హెచ్. జియా, దారవురెడ్డి రంగారావు, సోమంచి వరదరాజులు పేర్లు ప్రతిపాదింపబడ్డాయి. శ్రీ జియాకు 21, శ్రీ సత్యనారాయణకు 21, శ్రీ దా. రంగారావుకు 17, శ్రీ వరదరాజులకు 17 వోట్లు వచ్చుట వలన శ్రీ జియా, శ్రీ సత్యనారాయణగార్లు ఎన్నుకొనబడినట్లు ప్రకటించబడింది. (వ్య. వి.)

ఎస్సాన్ శరణార్థుల శిబిరం

అటవీమంత్రిచే సందర్శన

హైదరాబాద్, డిసెంబర్ 2: పునరావాస శాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎం.ఎస్. భార్గవ, అడవుల చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి. ఎస్. రావు, కలెక్టర్ ఇన్‌ఛార్జి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అలీఖాన్, తదితరులు వెంటరా అటవీశాఖ మంత్రి శ్రీ ఎస్. వెంచురామాపాయుడు ఎస్సాన్ శరణార్థుల కాలనీని సందర్శించారు. విద్యార్థులు మంత్రికి స్వాగతం చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన రెండు వందల శరణార్థుల కుటుంబాలవారు యిక్కడ నివసిస్తున్నారు. బాలలకోసం పాఠశాల ఏర్పాటు చేశారు. స్త్రీలు అంబర్‌చర్కా వడుకుతున్నారు. కొందరు బొమ్మలు చేస్తున్నారు. సమీపంలోగల శిబిరాలలో నాలుగు వందల కుటుంబాలవారు తాత్కాలికంగా ఉంటున్నారు.

శాశ్వత నివాసంకోసం కడుతున్న గృహాలను మంత్రి సందర్శించారు.

ఒకేగది ఉండే గృహాలతో మంత్రి అంతగా సంతృప్తి చెందలేదు. రెండు గదులు ఉండే యిళ్ళుగాని లేదా ప్రస్తుతం ఉన్నవాటిని అదనంగా వంటయిల్లుగాని కట్టాలన్నారు.

శరణార్థులు ట్రాక్టర్లతో భూమిని సాగులోకి తేవడానికి చేస్తున్న కృషిని పరిశీలించారు.

పాకిస్తాన్‌లోకంటే యిక్కడనే బాగున్నదని శరణార్థులన్నారు.

బందరులో సాహిత్య సభ

బందరు, డిసెంబరు 1: కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కేంద్ర గ్రంథాలయంలో యింటేరిల బరిగిన సాహిత్య సభకు శ్రీ విడియూలచంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ పెద్దిభోట్ల సుబ్బరామయ్య "అరువిక నవలల్లుగురించి, శ్రీ ఇదివిమ్ల "కథా సాహిత్యంగురించి ప్రసంగించారు. శ్రీ నేమాల పల్లిచంద్రశేఖరరావు వందన సమర్పణచేశారు.

విజయవాడలో రెండు ఆత్మహత్యలు

విజయవాడ, డిసెంబరు 4: గత నాలుగైదు రోజులలో యిక్కడ రెండు ఆత్మహత్యలు జరిగాయి. ఉరి తీసుకొని ఒకరు ఎండిపోతాగి యిద్దరు మరణించారు. పురుషులు ఆనుపతిలో కొంచెం కలుకుంటూ ఉన్నారు.

లబ్బీపేట పడమటిలో బందరు కాలువకు ఆవతలి గట్టుమీద్న రాటిగార్ తోటలో సుమారు 30 సంవత్సరాల వయస్సు గల కన్నయ్య ఒక రోజు అర్ధరాత్రి ఉరికు ఉరిపోయి చేలాడుతూ ఉరి బిగించుకొని చనిపోయాడు. ఉదయం గానీ యీ దృశ్యం అనేక మందిని ఆకర్షించింది. ఆనుపతిలో అనుమానాస్పదంగా జరిగింది.

మొన్నటిరోజు కనకదుర్గ అమ్మవారిఆలయ ధర్మవరంలో 30 సంవత్సరాల వయస్సుగల స్థానికోద్యోగి శ్రీ గుర్రం పుల్లయ్య మధ్యాహ్నం సుమారు 2—30 గంటలకు కొబ్బరి కాయనీళ్లలో ఎండిపి కలిపి తాను తాగి తన భార్యకు, 6 సంవత్సరాల కుమార్తెకు తాగించారని, సాయంత్రం 5 గంటలకు పిల్లవాడు, రాత్రి 11 గంటలకు తాను చనిపోయారు.

ఆనుపతిలో చేర్చబడ్డ భార్య మాత్రం యిప్పుడు కోలుకుంటోంది.

న్యూజిలాండ్ రోటరీ రోటరిక్లబ్ సమావేశాలలో శ్రీ మంగరాజు వివరణ

విజయవాడ, డిసెంబరు 4: ఈ రోజు సాయంత్రం యిక్కడ దుర్గాభవనంలో జరిగిన రోటరీ క్లబ్ సమావేశంలో శ్రీ జి. కె. మంగరాజు న్యూజిలాండ్‌లోని రోటరీ క్లబ్ గురించిన తమ అనుభవాలను వివరించారు.

శ్రీ టి. వి. ఎస్. మూర్తి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. శ్రీ చింతా సూర్యారావు వందన సమర్పణ చేశారు. శ్రీ మూర్తి, శ్రీ మంగరాజుకు పరిచయం చేశారు. ఈ వారంలో జన్మదినోత్సవం చెయుకున్న కొంత మంది సభ్యులను అభినందించటం జరిగిన పిదట యీ సమావేశంలో ముగ్గురు నూతన సభ్యులుగా స్వీకరింపబడ్డారు.

శ్రీయుతులు ఎస్. టి. మురళీధరరావు, ఎస్. వి. సుబ్బారావు, డా. జి. శంకర్, పి. మాధవరావు, ఆర్. వి. రాఘవరావు, ఇండియాల్ లుబ్రికాంట్ సమావేశంలో పాల్గొన్నారు. జర్మనీగాంధి సైనికులు శ్రీ హన్సుడి బోయర్ కూడా సంగీతం చేశారు.

శ్రీ చెన్నుపాటి కృష్ణమూర్తి రోటరీ అడిటోరియంకు రు 500లు విరాళం యిచారని మరో రు 500లు వాగ్దానం చేశారని ప్రకటించబడింది. పిల్లల పార్కుకు శ్రీ మంగరాజు రు. 100—లు బహూకరించారు. ఇంకా కొన్ని విరాళాలు కూడా ప్రకటించబడ్డాయి.

దేశముఖ్ దంపతులు విజయవాడ రాక

విజయవాడ, డిసెంబరు 4: శ్రీ సి. డి. దేశముఖ్ శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ యీ రాత్రి మెయిలులో యిక్కడికి రాగా మహిళా దర్బారమండి విచ్చేశారు. స్టేషన్‌వద్ద వారికి విజయవాడ సబ్‌కలెక్టరు శ్రీ పి. వి. రావు, శ్రీమతి రావు, గోరా, కె. ప్రభుద్దు మధుసూదనరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, షాన్ బాగి, వి. కృష్ణారావు, ఎం. ఫణిమోహన్, శ్రీమతి వి. కోటేశ్వరమ్మ మున్నగు వారు పుష్పమాలలు మంచ్చించి హృదయ పూర్వక స్వాగతమిచ్చారు.

గుంటూరు ఎదుర్బిక్షప్రాంతాలకు నాగార్జునసాగర్ నీరు

ఉచితంగా ప్రత్యేకంగా కాలువలకి ఉత్తరువు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 5—గుంటూరు జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద చేరని చెరువులకు అవకాశం గల ప్రతిచోట, త్రాంచిలువలకు తాత్కాలికతూములు కాలువల ద్వారా నాగార్జున సాగర్ కాలువ నీరు ఉచితంగా సప్లయి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

ఈ సంవత్సరం అనావృష్టి కారణంగా దెబ్బతింటున్న పైరుల రక్షణకొరకు ఈ ఉత్తర్వు చేయడం జరిగింది.

పల్నాడు, నత్తాపురం, నర్సరావుపేట, వినుకొండ, గుంటూరు, మిరియాల గూడెం తాలూకాలలోని గ్రామస్థులు ఆ ప్రాంతంలో కాలువనీటి సప్లయికోసం నాగార్జున సాగర్ కాలువల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను కలుసుకొనవలసి.

కొత్త సాగుకు తెగుళు

నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద మిరియాలగూడెం పమితిలో కొత్తగా సాగుచేసిన భూమిలో పరి, పేరు శనగ పైరులకు విపరీతంగా తెగులు తగిలింది.

16 పవర్ స్ప్రేయర్లతోను, హామీలుగా చేతితో పని చేయించే రెండువందల స్ప్రేయర్లతోను తెగుళ్ల నివారణకు నల్గొండ జిల్లా సస్య సంరక్షణ శాఖ బృందం శక్తివంచనకుండా కృషి చేస్తున్నా వారి కృషి చాలడం లేదు. స్ప్రే పరికరాలకు గృహిణి పండుటాకులు అవసరానికి గిరాకీ తగ్గలేదు.

వి. వి. గూడెం పమితిలోని పలగాడ, కిట్టాపూర్ కల్యాణపల్లి, అడవిదేవులపల్లి గ్రామాలలో పశువులకు 'మంగు' అనే వ్యాధి సోకుతున్నది.

పశుసంవర్ధకశాఖ పరిధిలోని ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టర్, నల్గొండ జిల్లా పశువైద్య అధికారి ఆ ప్రాంతంలను పట్టుకున్న వ్యాధిని అరికట్టడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

మిర్యాలగూడ పమితిలో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద జరిగిన అభివృద్ధిని గత వారం మిర్యాలగూడ పండర్యింపిన రెవిన్యూ రోల్డు నాలుగవ సభ్యుడు శ్రీ పిటలరాజు సమీక్షించారు.

మిర్యాలగూడ పమితిలో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద జరిగిన అభివృద్ధిని గత వారం మిర్యాలగూడ పండర్యింపిన రెవిన్యూ రోల్డు నాలుగవ సభ్యుడు శ్రీ పిటలరాజు సమీక్షించారు.

కృష్ణాజిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గం

బందరు డిసెంబరు 1: కృష్ణాజిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సమావేశం కలెక్టర్ జయకర్ పి. జాన్సన్ అధ్యక్షతన యింటేరిల జరిగింది. సంయుక్త కార్యదర్శి ఎం. బాలచంద్రరావు సమర్పించిన వార్షిక నివేదిక, జమాఖర్చుల నివేదిక ఆమోదించి, నూతన సంవత్సరం బడ్జెటు అంచనాలు తయారు చేశారు.

అనంతరం ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నుకొబడింది.

సర్వశ్రీ జయకర్ పి. జాన్సన్ (చైర్మన్), శ్రీమతి కాతరి జాన్సన్, పిన్నమనేని కోటేశ్వరరావు, డా: అబ్దుల్ కాయూంపైజి, ఆర్. ప్రభాకరరావు (ఉపాధ్యక్షులు), శీలంపెట్టి శ్రీధరం (కార్యదర్శి), డా: దాలిపర్తి సుబ్బారావు జిల్లా ప్రతినిధి). (వ్య.వి.)

కరోనా పరిస్థితి

గోల్వాల్కర్ సమీక్ష

అనంతపురం, డిసెంబర్ 4: దేశంలో అస్వస్థత పరిస్థితి క్రమశిక్షణారాహిత్యం అల్లకల్లోల పరిస్థితి నెలకొని వున్నదని, రాష్ట్రీయస్వయంసేవక సంఘం నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ పేర్కొన్నారు.

గత గురువారంనాడు యిచ్చట జరిగిన ఒక బహిరంగసభలో శ్రీ గోల్వాల్కర్ ప్రసంగిస్తూ అహింస ఆయుధాలు, ధనం కోసరం శత్రు మిత్రులపట్టం ఘోరంగా పున్నదని పేర్కొన్నారు.

మందు తీసుకొనకముందు 40 దినములు తీసుకొన్న తర్వాత

జీవన్‌టోన్

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 218/26

Phone No. 440206

పత్రికలలో ప్రకటనచేసిన కొన్నిమందులను వేసుకొని ఫలితాలను పొందని వారు అనేకులున్నారు. కాని జీవన్‌టోన్ కొనుక్కొని దానిని ఉపయోగించి ప్రయోజనం పొందండి. జీవన్ టోన్ కేవలం వనస్పతి కొవ్వునుంచి తయారు చెయ్యబడినది. జంతువుల కొవ్వు చేరుటవల్లనే ఈ అనుకోనటువంటి బలిష్ఠతకు కారణమని కొందరు అనుకోవటం పొరపాటు.

జీవన్‌టోన్ గుణములు - ఎంతమంచి ఆహారం తిన్నా, ఎముకల పొగులవలె బలహీనంగా ఉండేవారు కొంతమంది ఉన్నారు. అట్టి వారికి జీవన్‌టోన్ మంచి బలాన్ని, లావును, బరువును ఇస్తుంది. ఆకలిలేనివారికి మంచి జీర్ణశక్తినిస్తుంది. ఇది బలహీనత, నాళ్ళ చేతులు తేలిపోవుట, తల తిరుగుడు, రక్తహీనతలను పోగొట్టి పరిపూర్ణమైన దేహారోగ్యాన్ని, పుష్టిని ఇస్తుంది. శరీరం ఎరుపువాయి పొందటానికి జీవన్‌టోన్‌తో చూమాలు తీసుకొనండి. ఆరోగ్యవంతులకు కూడా జీవన్‌టోన్ మంచిది. జీవన్‌టోన్ తీసుకొన్నప్పుడు మీరు కొంత శరీర వ్యాయామం చెయ్యటం అవసరం. లేకపోతే మీ శరీరం అనవసరంగా లావెక్కుతుంది. కావలసిన బరువు, బలిష్ఠత చేరిన తెంటనే జీవన్‌టోన్ వేసుకోట నిలపడం మంచిది. స్త్రీలకాయులు జీవన్‌టోన్ తీసుకొనడం మంచిదికాదు. అట్టివారు జీవన్‌టోన్ తీసుకుంటే మేము బాధ్యులంకాము. స్త్రీలు బహిష్కాలంలో తీసుకొనకూడదు. ఇతర వివరాలు మందులో వంచబడతాయి.

వెల: 454 గ్రాములు రు. 10/— పోస్టు వార్షీలు అదనం.

స్కిన్ టిమ్స్: యువత సౌందర్యం కలిగియుండటం పరిపాటిదే. స్కిన్‌టిమ్స్ మీ చర్మాన్ని, మొటిమలు, స్ప్రేటలను మచ్చలు, నిర్జీవత, కోతలు, శోభినుంచి కాపాడుతుంది. స్కిన్‌టిమ్స్ ముఖమందలి వెంట్రుకలు తొలగించిన తరువాత వాడవలెను. మీరు ఏ స్నోనుగాని, పౌడరును గాని వాడవచ్చును. స్కిన్‌టిమ్స్ ఒక కోర్సు రు. 12/—

JOTHI HOSPITAL,
Post Box No. 1413,
38, Venkatanarayana Road,
MADRAS-17.

స్థానిక డాక్టరు: డాక్టరు దామోదరం, M.A., I.A.D.S.

భద్రాచలంలో వంకోటి తత్సవం

ప్రత్యేక బస్సుల ఏర్పాటు

మధిర, డిసెంబరు 2—భద్రాచలంలో జనవరి 3 పౌర్ణమినాడు 16 వరకు జరిగే వంకోటి ఉత్సవాలకు ఇటీవల ఇక్కడ జరిగిన జిల్లా అధికారుల సమావేశంలో ఏర్పాట్లను ఖరారు చేశారు.

ఈ ఏర్పాట్లను గురించి పరిశీలించడానికి ఖమ్మం జిల్లా అధికార్ల సమావేశాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ అంజాదీ ఆలీఖాన్ ఏర్పాటు చేశారు.

ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు విశేషంగా వచ్చే అవకాశాలున్నాయి. కనుక ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తలపెట్టారు.

విజయవాడ, మాచవరం, ఏలూరు కొవ్వూరు, గుంటూరు, తెనాలి, మచిలీపట్టణం: జగ్గయ్యపేట, కాకినాడ, మధిర, తిరువూరు, అశ్వారావుపేట, నల్గొండ, మిర్యాలగూడ, పరిగి, పూరుగంపాడు, ఎల్లందు, కరీంనగర్, కొత్తపేట, హైదరాబాద్, ఖమ్మంలనుంచి భద్రాచలంకు ప్రత్యేక బస్సులను నడపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ ఉత్సవ సమయంలో హైదరాబాద్, విజయవాడలనుంచి భద్రాచలంలోని రోడ్డు స్టేషన్‌కు తగినన్ని బోగీలను ఏర్పాటు చేయవలసిన దిగా రక్షణమధ్య రైల్వే అధికారులను కోరారు.

గుడివాడలో విద్యార్థి కాంగ్రెస్ స్థాపన

గుడివాడ, డిసెంబర్ 1: స్థానిక యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. మురళీధరరావు ఆధ్వర్యాన పెక్కుమంది విద్యార్థులు నిన్న యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ నిమ్మగడ్డ జనార్దనరావు అధ్యక్షతన సమావేశమై విద్యార్థి కాంగ్రెసు నెలకొల్పి ఈ క్రిందివారిని ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

శ్రీయుతులు మండలి వెంకటేశ్వరరావు (కన్వీనర్), యు. నాగేశ్వరరావు (జాయింట్ కన్వీనర్), కె. పణిబాబు (సెక్రటరీ), ఎ. రామమోహనరావు (జాయింట్ సెక్రటరీ) సి. ఆర్. కె. ప్రసాద్ (కోశాధికారి).

యువజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ బి. వేణుగోపాలరావువందనసమర్పణచేశారు. (వ్య.వి)

సినీనటుల ప్రదర్శనలో అల్లరి

రాజమండ్రిలో సంఘటన

రాజమండ్రి, డిసెంబరు 3: గత గురువారం రాత్రి 10 గం.కు యిక్కడ లక్ష్మీటాకీసులో యేర్పాటు కాబడ్డ — రాజమహేంద్ర డాన్సు, రమణారెడ్డి మాజుకు ప్రదర్శన, సకాలంలో ప్రారంభించబడనందునను, రాజమహేంద్రవరానికు రాకపోవడంవల్లను, రాత్రి 12 గం. ప్రాంతంలో సభా జరిగింది. ప్రేక్షకులు ఉద్రిక్తులై కొన్ని కుర్చీలు ఎత్తుకుపోయారని, తర్వాత తెల్లవారుజామున డాన్సులు గిందివి శాలినింది. (వ్య.వి)

ఆంధ్రలో మెంరారి పర్యటన వివరాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 5—ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ బొంబాయినుంచి ప్రత్యేక విమానంమీద 10 వ తే ఉదయం 9—30 గం.లకు విశాఖ పట్నం చేరతారు. 11 గం.లకు కోరమాండల్ ఎరువుల కంపెనీ కర్మాగారానికి ప్రారంభోత్సవంచేసి, 12 గంటలకు హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో గ్రేవింగు డాకుకు శంకు స్థాపన చేస్తారు.

ఆ రోజు మధ్యాహ్నం 3—30 గంటలకు విమానం మీద విజయవాడచేరి, ఆటోనగర్, గాంధి కొండ సందర్శించి, సాయంకాలం 5—30 గం.లకు బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. రాత్రి 8—30 గం.లకు హైదరాబాదుచేరి, అక్కడనుంచి రాత్రి 10—27 గం.లకు కాచిగుడా స్టేషన్‌నుంచి రైలులో కర్నూలుకు బయలుదేరతారు.

11 వ తే న ఎమ్మిగనూరులో ఉదయం 9 గం.లకు సహకార సంఘాలు, వ్యవసాయ పరిశోధన కేంద్రం పాడి కేంద్రం సందర్శిస్తారు. మధ్యాహ్నం 3—30 గం.లకు ఆదోని కళాశాల మానవ భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు. 12 వ తేది ఉదయం 4—42 గం.లకు హైదరాబాద్ చేరి, 7—50 గం.లకు విమానంలో ఢిల్లీ వెడతారు.

ఎస్సీల ఆందోళన

ఆదిమంత్రిచే సందర్శన

హైదరాబాద్, డిసెంబర్ 2: పునరావాస శాఖ ఉపకార్యదర్శి శ్రీ ఎం.ఎస్. భార్గవ, అడవుల చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి. ఎస్. రావు, కలెక్టర్ ఇన్‌ఛార్జి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అలీఖాన్, తదితరులు వెంటరా

దుర్భిక్ష ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 5—ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ నుంచి విమానంలో బెంగుళూరు వెళ్లారు. అక్కడనుంచి తిరుమలై చేరతారు. మరునాడు చిత్తూరులో శ్రీనివాస డిస్టిలరీకి ప్రారంభోత్సవం చేస్తారు.

7వ తేదిన కావలిలో ఆ ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితులను గురించి తెలుసుకొంటారు. కందుకూరులో జరిగే పంచాయతి సమితి అధ్యక్షుల, సభ్యుల, శాసన సభ్యుల, ఇతర పెద్దల జిల్లా అధికారుల సమావేశంలో పాల్గొని, దుర్భిక్ష పరిస్థితులను గురించి చర్చిస్తారు.

8వ తేదిన ఒంగోలు, నర్సారావు పేట లలో ఆ ప్రాంతాలలోని దుర్భిక్ష పరిస్థితులను గురించి తెలుసుకొని, గుంటూరులో జరిగే శాసన సభ్యుల, సమితి అధ్యక్షుల, సభ్యుల, జిల్లా అధికారుల సమావేశంలో పాల్గొంటారు.

9వ తేదిన విశాఖ పట్టణంలో జిల్లా పెద్దలు అధికారులు, సమితుల ప్రతినిధులతో జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులను గురించి చర్చిస్తారు.

10వ తేదినుంచి ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ కలసి, విశాఖ కృష్ణా, కర్నూలు జిల్లాలలో 11వ తే వరకు పర్యటిస్తారు.

భాషాబిల్లుపై ఉత్తర ప్రదేశ్ విధాయకదళాలలో విభేదాలు

బిల్లునం వ్యతిరేకిస్తూ సమన్వయ కమిటీ తీర్మానం : కమ్యూనిస్టుల అసమ్మతి

లక్నో, డిసెంబరు 5 :

ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయకదళ్ సమన్వయ కమిటీ నిన్న ఇక్కడ సమావేశమై దళ్‌లోని వివిధ పార్టీలు ఎదుర్కొంటున్న చిక్కులను గురించి చర్చించింది. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన భాషాబిల్లుకు, రాష్ట్రప్రభుత్వం శాంతి భద్రతల విషయంలో తీసుకుంటున్న చర్యలకు ఈ సమావేశం తీవ్ర నిరసన తెలిపింది.

భాషా బిల్లు చర్చకు వచ్చిన సందర్భంలో బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ విజ్ఞప్తి చేయాలన్న తీర్మానంపై కమ్యూనిస్టు సభ్యులకు, ఇతర పార్టీల సభ్యులకు తీవ్రమైన అభిప్రాయ భేదాలు వచ్చాయి.

మొత్తంమీద ఈ తీర్మానాన్ని కమ్యూనిస్టు సభ్యుల అసమ్మతిపత్రాన్ని జతపరుస్తూ ఆమోదించడం జరిగింది.

భాషాబిల్లును వ్యతిరేకిస్తూ దాన్ని ఉపసంహరించుకోవాలని గట్టిగా కోరింది.

రాష్ట్రప్రభుత్వం బహిరంగసభలు, ప్రదర్శనలపై నిషేధాలు తొలగించి, అరెస్టు అయిన ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన కార్యకర్తలను విడుదల చేయాలని కోరుతున్నది. భాషా బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళనను శాంతియుతంగా కొనసాగించవలసిందిగా ఈ తీర్మానం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

తమ రాజీనామాలను ఉపసంహరించుకోవలసిందిగా కమ్యూనిస్టు మంత్రులకు విజ్ఞప్తి చేసింది.

పోలీసుల దురుసుతనంపై దర్యాప్తు జరపడానికి, అందుగులు సభ్యులతో సంప్రదించి నియమించాలని సమన్వయ కమిటీ నిర్ణయించింది. దీనికి శ్రీ ఉగ్రసేన్ (ఎస్. ఎస్. పి.) దల్ ప్రధాన కార్యదర్శి కన్వీనర్‌గా వుంటారు.

ఈ తీర్మానానికి అసమ్మతి తెలుపుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రవీంద్ర నిన్న ఇలా చెప్పారు: "హిందీ జాతీయభాష కావడానికి కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకం కాదు. కాని దేశం క్లిష్ట స్థితిలో వున్న ప్రస్తుత సమయంలో హిందీతరర ప్రాంతాల వారిలో అనుమానం, వ్యతిరేకత జనింపజేసే చర్యలు తీసుకోనరాదని మా పార్టీ భావిస్తున్నది."

కమ్యూనిస్టులు ఒక్కొక్క హిందీని బలపరుస్తూ, వేరొక వైపు భాషా బిల్లును కూడా సమర్థించడం రెండు నాల్కలధోరణి వున్నదని జనసంఘం విమర్శించింది.

యు. పి. మంత్రుల భార్యల నిర్ణయం

లక్నో నిషేధాజ్ఞలు తొలగించకపోతే, నిషేధాజ్ఞలు ఉల్లంఘించి అరెస్టు కావడానికి జనసంఘ మంత్రుల భార్యలు నిశ్చయించారు.

ఢిల్లీలో ప్రదర్శన

న్యూఢిల్లీ, డిసెంబరు 5 : ఢిల్లీ యూనివర్శిటీ ఆవరణలో నిన్న కొంతమంది విద్యార్థులు ఇంగ్లీషు వ్యతిరేక నినాదాలు చేశారు. అధికారభాషాచట్టం సవరణబిల్లును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.

తమిళ పార్లమెంటు సభ్యుల హర్షం

మద్రాసుకు చెందిన ఇద్దరు పార్లమెంటు సభ్యులు (శ్రీ ఆర్.టి.పార్థసారథి, వి. సాంబశివం) నేడు ప్రధానమంత్రిని కలుసుకుని భాషాబిల్లుపట్ల తమ సంతృప్తి వెల్లడించారు.

ఈ బిల్లు సముచిత రీతిలోను, హిందీ, హిందీయేతర ప్రజలు ఆమోదించడానికి వీలుగా రాజీమార్గంలో కలదని ప్రధానమంత్రి అన్నారు.

పాట్నాలో ప్రదర్శన

పాట్నా, డిసెంబరు 5 : బీహారు రాష్ట్ర అంగ్లేజ హటావో 'సమ్మేళనం' ఆధ్వర్యాన నిన్న విద్యార్థులు పెద్ద ప్రదర్శనజరిపి భాషా బిల్లును ఉపసంహరించాలని కోరుతూ నినాదాలు చేశారు.

బెంగుళూరులో

హిందీలో నిర్బంధ పరీక్ష రద్దుచేయడానికి వ్యతిరేకంగా నిన్న బెంగుళూరులోని హైస్కూళ్ళ విద్యార్థులు తరగతులకు హాజరు కాలేదు.

కొంతమంది విద్యార్థులు ఆర్. టి. సి. బస్సులపైనా, వీధి దీపాలపైనా రాళ్ళు విసిరారు. దీనివల్ల కొన్ని బస్సులు దెబ్బతిన్నాయి.

7 లక్షల టన్నుల ఆహార ధాన్యాల సేకరణ

1968 విధానంపై బెంగాల్ ప్రభుత్వప్రకటన

కలకత్తా, డిసెంబర్ 5

1968 సంవత్సరంలో రాష్ట్రంలో ఏడు లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించాలని ఎన్నిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర ప్రభుత్వం గతరాత్రి ప్రద్దు పోయినతర్వాత జారీచేసిన పత్రికా ప్రకటనలో వచ్చే ఏడాది ఆహారవిధానాన్ని వివరించింది.

భారత ఆహారసంస్థవారు ఏజెంట్ల ద్వారాను, సహకార సంఘాల ద్వారాను బహిరంగ మార్కెట్‌లో ఆహారధాన్యాలను నేరుగా కొనుగోలు చేస్తారు.

నీటి పారుదల సౌకర్యాలు వున్న ప్రాంతాలలో ఆరుఎకరాలు పైబడిన రైతులపైనా, నీటి పారుదల సౌకర్యాలు లేని ప్రాంతాలలో ఎనిమిది ఎకరాలు పైబడిన రైతులపైనా లెవీ విధిస్తారు.

చట్టబద్ధమైన లేదా, సవరించిన రేషనింగు అమలులో వున్న ప్రాంతాలలో రేషనింగు దుకాణాలద్వారా సబ్సిడీ బియ్యాన్ని విక్రయించే పద్ధతిని ఉపసంహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇకనుంచి ఈ దుకాణాల్లో లాభనష్ట రహిత ప్రాతిపదికపై బియ్యాన్ని అమ్ముతారు. ప్రభుత్వం దగ్గరవుండే బెంగాల్ బియ్యం నిల్వల ప్రకారం బియ్యాన్ని కొద్దిగా హెచ్చు ధరకు అమ్ముతారు.

ప్రస్తుతం వున్న ఆహార, సహాయ కార్యక్రమాల అమలు సంఘాలను, జిల్లాస్థాయిలో తప్ప మిగిలిన అన్ని స్థాయిలలోను రద్దు చేశారు. జిల్లా స్థాయిలో సంఘం సలహా సంఘంగా మాత్రమే వుంటుంది.

రేషనింగు లేని ప్రాంతాలలో పరిమితమైన లైసెన్సుదారు టోకు వ్యాపారులకు బియ్యం విక్రయానికి అనుమతిస్తారు.

వచ్చే ఏడాది ఆరంభం నుంచి తలకు వారానికి ఒక కిలో బియ్యం, ఒక కిలో గోధుమల చొప్పున రేషన్ యివ్వాలని, ఆ తర్వాత బియ్యం సరఫరాచేయబడే పద్ధతిలో మార్పు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఏజెంట్లు కావలెను

(కింది వూళ్ళలో ఆంధ్రపత్రిక దినపత్రిక వారపత్రిక ఏజంటు బారతులను వారి స్థానం భర్తీకై నియమించుటకు మ్యూన్ బిందర్లు కావలెను.

వూరు		జిల్లా
శ్రీశైలం	—	కర్నూలు
ఉదయగిరి	—	నెల్లూరు
శ్రీకూర్మం	—	శ్రీకాకుళం
ముస్తాబాదు	—	కృష్ణా

మేనేజర్ ఆంధ్రపత్రిక

దివిసీసాప్పాకలిక్ లిమిటెడ్ ఎండస్ట్రియల్ కాపాలిటీ లిమిటెడ్, (పంచదార ఫ్యాక్టరీ) ఏటికొప్పాక, విశాఖపట్నం జిల్లా (ఆం. ప్ర.)

కావలయును

మొదటి తరగతి బాయిలర్ అటెండెంట్సు వుద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హతలు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే జారీ చేసిన మొదటి తరగతి బాయిలర్ సర్టిఫికేట్సు కలిగి అనుభవముకల అభ్యర్థులకు ప్రాధాన్యతలభించును.

జీతము : పంచదార పరిశ్రమకు కేంద్ర వేజబోర్డుచే నిర్ణయించిన రేట్లు మేరకు పూర్తి వివరములతో దరఖాస్తులు తక్రింది పంతకపు చిరునామాకు 22—12—67 తేదీన ఆలోగా చేరునట్లు పంపగలరు.

(సం.) సి సుదర్శనరాజు
మేనేజరు.

కౌలుదార్ల సమస్యపై బీహారు మంత్రివర్గంలో విభేదాలు

కమ్యూనిస్టులు జనసంఘం వైదొలగినా ప్రభుత్వ నిర్వహణకు ఎస్.ఎస్.పి.యోచన

పాట్నా, డిసెంబరు 5 :

కౌలుదార్ల వాటా సమస్యపై కమ్యూనిస్టులు, జనసంఘం వివాదాన్ని రచ్చకీడ్చితే, ఐక్య సంఘటనసంచి తమ పార్టీ విడిపోయి స్వయంగానే ప్రభుత్వాన్ని నిర్వహించడానికి సిద్ధంగా వున్నదని బీహారు మంత్రి శ్రీ భోలాప్రసాద్ సింగ్ (ఎస్. ఎస్ పి.) నిన్న నోక ప్రకటనలో హెచ్చరించారు.

శ్రీ సింగు ఎస్. ఎస్. పి. శాసన సభాపక్ష నేత కూడ.

కమ్యూనిస్టులకు, జన సంఘానికి మధ్య అస్వీకరంగా కొనసాగుతున్న రాజకీయ పోరాటమూలంగా ఆరు పక్షాలూ కూలిపోవచ్చని, ఈ రెండు పార్టీలు లెక్కచేయకుండా మిగిలిన ప్రభుత్వాన్ని పడకుండా వుంచడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పారు.

పంచదార కార్మికుల సమస్యపై కమ్యూనిస్టులు గ్రామీణ ప్రాంతాలలో అల్లర్లు పుట్టిస్తుండగా, జనసంఘం భూస్వాములను మంత్రిస్తున్నదని వీరిలో ఏ ఒక్కరూ భూమిలేనివారి ప్రయోజనాలను కాపాడడానికి పాటుపడటంలేదని తమ పార్టీ భావిస్తున్నదని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

బీహారు ఆహార శాఖమంత్రి శ్రీ కేదార్ పాండే (ఎస్. ఎస్. పి.) నిన్న ఇక్కడ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, కమ్యూనిస్టులు, జనసంఘం రెండు పార్టీలపట్ల మంత్రివర్గం తీర్మానాలు ఆమోదించి, ఐదు వారాల్లో విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారని, ఈ పద్ధతి సమస్యపై పరిష్కారం కాదని, తమకు గనుక ఆ రెండు పార్టీలలో దేనికి చెందిన మంత్రివర్గంనుంచి వైదొలగే వాటిలేదని చెప్పారు.

కలకత్తా జెయిలులో నిరాహారదీక్ష

కలకత్తా, డిశంబరు 4: శ్రీ పి. సి. ఘోష్ మంత్రివర్గం ఏర్పడిన మీదట ప్రెసిడెన్సీ జెయిల్లోనుంచి కింద అరెస్టు చేయబడిన 65 మంది, డిటెన్యూలను ప్రకటనద్వారా విడుదల చేయాలని కోరుతూ, ఇవ్వేళనుంచీ, నిరాహారదీక్ష చేయాలని నిర్ణయించారు.

క్రీడారంగం:

వెయిట్ లిఫ్టింగ్‌లో ఖ్యానం కొత్త రికార్డు

"ఆంధ్రశ్రీ"గా పి. రామం ఎన్నిక

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, డిసెంబరు 5 : కాకినాడ 'యంగ్ మెన్' యూనియన్ క్లబ్ ఆధ్వర్యాన 21వ ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్, శరీరసౌష్ఠవ, కబాడీ పోటీలు నవంబర్ 30వ తేదీనుంచి డిసెంబర్ 3వ తేదీవరకు ఇక్కడ జరిగాయి.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు పోటీల సూపరింటెండెంట్ శ్రీ కె. ఏ. నారాయణస్వామి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ జి. వీరరాఘవగుప్త, రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రంగదాసు చౌదరి ప్రసంగించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ జి. ఏ. రావు స్వాగతం చెప్పారు.

హెవీ వెయిట్ పోటీలో శ్రీ వి. ఎస్. ఆర్. ఖ్యానం 130 కిలోలబరువును ఎత్తి 1953లో శ్రీ కె. ఈశ్వరరావు స్థాపించిన 122.5 కిలోల రికార్డును అధిగమించారు.

శరీర సౌష్ఠవ పోటీలో శ్రీ పి. రామం 1967—68 సంవత్సరానికి "ఆంధ్రశ్రీ"గా ఎన్నికయ్యారు. 1965—66 లో కూడా లభించిన ఆంధ్రశ్రీగా ఎన్నికయ్యారు.

పోటీల ముగింపుసభలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

దేవాదాయమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు శరీర సౌష్ఠవావశ్యకతను గురించి మాట్లాడారు.

శ్రీయుతులు దండమూడి రాజగోపాలరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. వి. ప్రసాదరావు ప్రసంగించారు. శ్రీ దండమూడి బహుమతులను యిచ్చారు. డాక్టర్ కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

పోటీల ఫలితాలు : ఫ్లైయింగ్ వెయిట్: (1) రామకృష్ణారెడ్డి (250 కిలోలు). (2) టి. వెంకటేశ్వరరావు.)3) ఎ. అప్పన్నయ్య. ప్రత్యేక బహుమతి : ఎస్. సూర్యారావు.

బాంటమ్ వెయిట్ : (1) ఎ. శ్రీనివాస బాబు(255 కిలోలు). (2) కె. వెంకటరాజు. (3) ఎం. వెంకటేశ్వరరావు.

ఫీదర్ వెయిట్ :(1) పి. కాశీవిశ్వనాథం. (270 కిలోలు). (2) బి. ధనంజయ్య. (3) వై. ఆంజనేయులు.

లైట్‌వెయిట్ : (1) కె. ఆర్. ఆర్. మోహనరావు. (2) వి. వి. బి. నరసింగరావు. (3) వై. ఆంజనేయులు.

మిడిల్ వెయిట్ :(1) ఆర్. సూర్యనారాయణ. (2) పి. పూర్ణచంద్రశేఖరరావు.

లైట్ హెవీ వెయిట్ : (1) పి. నరసింహారావు. (2) కె. రామకృష్ణారావు.

మిడిల్ హెవీ వెయిట్ :(1) గోర్లి అప్పారావు. (2) జి. గోవిందరావు.

హెవీ వెయిట్ : (1) వి. ఎస్. ఆర్. ఖ్యానం. (2) డి. రామారావు.

కొల్లి రంగదాసు చౌదరి, చెన్నుపాటి శేషగిరిరావు, ఎ.పి. రంగా, యు. శ్రీనివాసరావు, బి. రాజగోపాలరావు వ్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

కబాడీ పైనల్స్‌లో సామర్లకోట రాయలీ జట్టు కాకినాడ రాజమహేంద్రజట్టుపై గెలిచి ఎం. ఎస్. ఎస్. ఛాలెంజ్ కప్ కైవశం చేసుకొంది. విజేతలకు బహుమతిని, షీల్డును సాంబారు.

శ్రీ డి. ఎస్. అప్పారావు బహూకరించిన షీల్డును "ఆంధ్రశ్రీ కి యిచ్చారు.

తూర్పు గోదావరిజిల్లా పోలీసు కీడోత్సవాలు

వార్షిక జిల్లా పోలీసు క్రీడోత్సవాలు ఇక్కడి పోలీసు పెరేడు గ్రౌండ్సులో మొన్న జరిగాయి. తూర్పు ప్రాంత డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. డి. సలాంఖాన్ వందన స్వీకారం చేశారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. వి. నారాయణస్వామి ప్రసంగించారు. సభకు జిల్లా క్రీడామండలి కార్యదర్శి శ్రీ పి. హెచ్. ఎస్. బి. శర్మ అధ్యక్షత వహించారు.

పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి తాజాఅబ్దుస్సలాంఖాన్ బహుమతులనిచ్చారు.

సాయుధ రిజర్వుపోలీసులకు జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో కాకినాడ 'ఏ' యూనిటుకు చెందిన ఎ. అజీజ్ గెలిచారు. పోలీసులకు జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో వి. సూర్యారావు గెలిచారు. హోమ్‌గార్డులకు జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో వి. నన్నారావు గెలుపొందారు. 110 మీటర్ల హర్డిల్సులో కె. వీరరాజు 400 మీటర్ల రేసులో కాకినాడ సాయుధ పోలీసు విభాగం 'స్పోర్టైకిల్‌రేసు'లో ఎ. శేషగిరిరావు గెలిచారు. లాంగ్ జంప్‌లో రాజమండ్రి జట్టు గెలిచింది.

గుంటూరు టెన్నిస్ పోటీ ఫలితాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 5 : గుంటూరు టెన్నిస్ క్లబ్ ఫైనల్స్ పోటీలు మొన్న సాయంత్రం ఇక్కడ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగాయి. జిల్లాజడ్జి శ్రీ సుధుసూదనరావు బహుమతి ప్రదానం చేశారు. జిల్లా జనసంబంధ శాఖ అధికారి శ్రీ జి. కుమారస్వామిరెడ్డి స్వాగతం చెప్పారు. పోటీ ఫలితాలు : పురుషుల సింగిల్స్: విన్నర్స్ : గోపాలరావు. రన్నర్స్ : రామకృష్ణ. పురుషుల డబుల్స్ : విన్నర్స్—రామకృష్ణ, సత్యనారాయణ. రన్నర్స్ : రమణశాస్త్రి, సూర్యారావు.

మహిళల సింగిల్స్ : విన్నర్ : శ్రీమతి విజేత్. రన్నర్ : శ్రీమతి సూర్యారావు.

డబుల్స్ : విన్నర్స్ శ్రీమతి రాజకుమారి, శ్రీమతి శేషయ్య. రన్నర్స్: శ్రీమతి జి. నిర్మలా రెడ్డి, కుమారి శోభ.

మెన్స్ డబుల్స్ : విన్నర్స్ : నర్సింగరావు ఆంజనేయులు. రన్నర్స్ : జాఫర్, గోవిందరావు.

మిక్స్‌డ్ డబుల్స్ : విన్నర్స్: శ్రీమతి మూర్తి రావు, డాక్టర్ సూర్యారావు. రన్నర్స్: సుందరరావు, కుమారి శోభ.

బాలుర సింగిల్స్ : (15 ఏండ్లలోపైన) విన్నర్ : సుమంత్ కుమార్. రన్నర్: విటల్.

15 ఏండ్లలోపు బాలురు : విన్నర్ నిర్మల్. రన్నర్ గిరిధర ప్రసాద్.

బందరులో అంతర్‌కళాశాల ఆటల పోటీలు

బందరు, డిసెంబర్ 5 : ఆంధ్ర విశ్వవిద్యాలయం, అంతర్ కళాశాల "ఏ" మండల ఆటల పోటీలను జిల్లాకలెక్టర్ పి. ఏ. శ్రీ కె. హనుమంతరావు ప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ ఎస్. శ్రీధరం అధ్యక్షతవహించారు.

ఆంధ్ర జాతీయ కళాశాల ఆవరణలో జరుగుతున్న ఈ పోటీలలో కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి 11 జట్లు పాల్గొంటున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. హెచ్. కులుంబరావు స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్. పాండురంగారావు వందనసమర్పణ చేశారు.

పోటీల ఫలితాలు : వాలీబాల్ : భీమవరం డి. ఎన్. ఆర్. కళాశాలజట్టు విజయవాడ ప్రభుత్వ కళాశాల జట్టును 2—0 గేములతోను, బందరు హిందూ కళాశాల జట్టు విజయవాడ కె. బి. ఎన్. కళాశాల జట్టును 2—1 గేములతోను వోడించాయి.

హాకీలో ఏలూరు సి. ఆర్. ఆర్. కళాశాల జట్టు బందరు హిందూకళాశాల జట్టుపై 3—1 గోలులతోను, బందరు ఎ. జె. కళాశాల జట్టు నోబుల్ కళాశాలజట్టు (ఈ జట్టు పోటీలో పాల్గొలేదు) పైన గెలుపొందాయి.

బాలీ బ్యడ్మింటన్‌లో బందరు నోబుల్ కళాశాలజట్టు గుడివాడ ఎ. ఎన్. ఆర్. కళాశాలజట్టును 2—0 గేములతోను, మచిలీపట్నం డి. ఎ. ఆర్. కళాశాల జట్టు బందరు నోబుల్ కళాశాల జట్టును 2—1 గోలులతోను, భీమవరం డి. ఎన్. ఆర్. కళాశాల జట్టు ఏలూరు సి. ఆర్. ఆర్. కళాశాలజట్టును 2—0 గేములతోను వోడించాయి. విజయవాడ కె. బి. ఎన్. కళాశాల జట్టు ఉపసంహరించుకొన్నందువల్ల నర్సాపురం కళాశాల జట్టు గెలుపొందినట్లు ప్రకటించారు.

క్రికెట్‌లో బందరు హిందూ కళాశాల జట్టు, మచిలీపట్నం డి. ఎ. ఆర్. కళాశాల జట్టును వోడించింది. స్కోరు : బందరు జట్టు 7 వికెట్లకు 214 పరుగులు, మచిలీపట్నం జట్టు 7 వికెట్లకు 6 పరుగులు.

ఫుట్‌బాల్‌లో బందరు నోబుల్ కళాశాల జట్టు పాల్గొనకపోవడం వల్ల నరసాపురం కళాశాల జట్టు ఎన్నికయినట్లు ప్రకటించారు. భీమవరం డి. ఎన్. ఆర్. కళాశాలజట్టు బందరు హిందూ కళాశాల జట్టును 3—2 గోలులతో వోడించింది.

హాకీలో విజయవాడ లయోలా కళాశాల ఏలూరు సి. ఆర్. ఆర్. కళాశాలజట్లు డ్రా అయ్యాయి. బందరు బాలయోగి కళాశాలజట్టు భీమవరం డి. ఎన్. ఆర్. కళాశాల జట్టును 2—0 గోలులతో వోడించింది.

బాలీ బ్యడ్మింటన్‌లో విజయవాడ ప్రభుత్వ కళాశాలజట్టు డేవిస్పేటహైదరాబాదు కళాశాలజట్టును 2—1 గేములతోను, భీమవరం డి. ఎన్. ఆర్. కళాశాలజట్టు బందరు నోబుల్ కళాశాల జట్టును 2—0 గేములతోను, నరసాపురం కళాశాలజట్టు మచిలీపట్నం డి. ఎన్. ఆర్. కళాశాల జట్టును 2—0 గేములతో వోడించాయి.

కబడీలో నరసాపురం కళాశాలజట్టు బందరు హిందూ కళాశాలజట్టును వోడించింది.

వాలీబాల్‌లో ఆంధ్ర లయోలా కళాశాల జట్టు నరసాపురం కళాశాలజట్టుపై 2—0 గేములతోను, బందరు నోబుల్ కళాశాలజట్టు మచిలీపట్నం డి. ఎ. ఆర్. కళాశాలజట్టుపై 2—0 గేములతోను, ఏలూరు సి. ఆర్. ఆర్. కళాశాలజట్టు తాడేపల్లిగూడెం జట్టుపై 2—0 గేములతోను గెలుపొందాయి.

కో—కో లో బందరు హిందూకళాశాల జట్టు విజయవాడ ప్రభుత్వ కళాశాలజట్టును 16—12 పాయింట్లతో వోడించింది.

టేబుల్ టెన్నిస్‌లో విజయవాడ లయోలా కళాశాలజట్టు, బందరు ఎ. జె. కళాశాల జట్టుపై విజయం సాధించింది.

చెస్సులో భీమవరం డి. ఎన్. ఆర్. కళాశాలజట్టు, బందరు ఎ. జె. కళాశాల జట్టును 6—3, 6—4 స్కోరులతోను, విజయవాడ ఎ. పి. కళాశాలజట్టు నరసాపురం కళాశాలజట్టును 6—0, 6—1 స్కోరులతోను వోడించాయి.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S Sambhu Prasad, Phone : Vijayawada 5667. U26.

షోకైన యువకులు!

తప్పకుండా

ELPAR®

ఎల్ పార్ బట్టలను ధరించి ఉండాలి...

(లేకపోతే అంత దర్జాగా కనపడదు)

ఈ కాలమునకు సరిపోయేలా. యవ్వనపు సౌందర్యమునకు మెరుగులు పెట్టే—ఎక్కడైనా శోభ చేకూర్చే—ఎల్‌పార్ సూటింగులు. వీటికి ఎక్కువ శ్రద్ధ అవసరము లేదు.

అవి మామూలుగా ముడుతలు పడకుండా సొగసుగా ఉంటాయి. వీటిని ధరించి హాయిగా ఉండండి! ఎల్‌పార్ జోధ్‌పురి—నేటి ఫ్యాషన్లలో అగ్రస్థానము దీనిదే. ఎల్‌పార్ షర్టింగులు, బుష్ షర్టింగులు సొగసుగా కనపడతాయి మరియు వీటిని సులభముగా ఉతుకుకోవచ్చును! అన్ని ఎల్‌పార్ బట్టలు పురుషులకు నిజంగా హుందాతనమును యిస్తాయి!

ప్యారెగాన్

ఎల్ పార్—క్రొత్త సింథెటిక్ ఫైబర్ యొక్క బట్టలు— కుటుంబము అంతటికీ

ప్యారెగాన్ టెక్స్‌టైల్ మిల్స్, బొంబాయి-13.

everest/148/PTM

విశాఖపట్నం జిల్లా శృంగవరపుకోట తాలూకా

లక్కవరపుకోట గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

ఈ పంచాయితీ పరిధిలోగల ఈ దిగువ నుదహరించిన పనులు చెయ్యుటకుగాను పిలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఈ దిగువ సంలకము చేసినవారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని తే 18—12—67 సోమవారం సా. గం. 4—00 వరకు పంచాయితీ ఆఫీసర్లు కంట్రాక్టర్లు సమక్షంలో తీసుకొనబడును. అదేరోజు సా. గం. 4—15 వి. లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ధరావత్తు చెల్లించిన రశీదు టెండరులో దాఖలు చేయవలయును. సకాలములో అందని, ధరావత్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు.

ఎట్టి కారణము చేతనయినా ఏ టెండరునైనా అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు లక్కవరపుకోట పంచాయితీ కార్యనిర్వాహకాధికారికి హక్కుగలదు. మిగిలిన వివరములు పంచాయితీ ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

క్ర. సం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావత్తు	పనిపూర్తి చేయు కాలం
1.	శతకంటుట్టు పంట దక్షిణంగా సంగం చప్పుడు ఇంటి వరకు పక్కా మేసనీ డ్రైనీ కట్టుటకు.	3500/—	17./	నెలదినములు
2.	పంచాయితీ బస్సునుండి పశ్చిమ సాగరం గట్టువరకు పక్కా మేసనీ డ్రైనీ కట్టుటకు.	3700/—	18/—	నెలదినములు

(సం.) పి జేవగిరిరావు,
కార్యనిర్వాహకాధికారి.